JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 302 21 ఆదివారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



జనసైన్యం సిటి

సిఎమ్ఆర్ఎఫ్ 64 మరియు కల్యాణలక్ష్మి 45 చెక్కులకు గాను 66 లక్షల 46 వేల 320 రూపాయలు విలువచేసే చెక్కులను మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఈరోజు (20/06/25) మధ్యాహ్నం 2 గంటలకు మంత్రిగారి క్యాంప్ కార్యాలయం మంథనిలో మంత్రిగారి చేతుల మీదుగా సిఎమ్ఆర్ఎఫ్ మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేయనున్నారు. పెద్దపల్లి జిల్లాలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్, పాలకుర్తి మరియు ఇతర మండలాలకు సంబంధించిన సిఎమ్ఆర్ఎఫ్ (64 చెక్కులకు గాను - 21 లక్షల 41 వేల 100 రూపాయలు) విలువ చేసే చెక్కుల వివరాలు :-

1) మంథని మండలం - సీఎంఆర్ఎఫ్ (29 చెక్కులు) - 8,32,000/-.

2) ముత్తారం మండలం - సీఎంఆర్ఎఫ్ (09 చెక్కులు) - 3,24,100/-

3) రామగిరి మండలం - సీఎంఆర్ఎఫ్ (07 చెక్కులు) - 2,87,000/-

4) కమాన్ పూర్ మండలం - సీఎంఆర్ఎఫ్ (08 చెక్కులు) - 2,68,500/-

5) పాలకుర్తి మండలం - సీఎంఆర్ఎఫ్ (04 చెక్కులు) - 1,49,000/-

6) ఇతర మండలాల - సీఎంఆర్ఎఫ్ (07 చెక్కులు) - 2,80,500/-

మంథని నియోజకవర్గంలోని పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి గౌరవ ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేపించారు...

మంథని మండలం సీఎంఆర్ఎఫ్ చెక్కుల వివరాలు:-

1) మీసాల బక్కమ్మ విలోచవరం -- 15,000.2) కొమ్ము శ్రీనివాస్ చిల్లపల్లి - 27,500.3) దండిగ స్వప్న ఎక్లాస్ పూర్ - 16,000.4) దుర్కి తిరుపతమ్మ నగరంపల్లి - 20,000.5) పుప్పాల లక్ష్మి , గోపాల్ పూర్ - 22,500.6) బొలిశెట్టి రాజేశ్వరి మంథని - 19,500.7) ఈసంపల్లి సునీత కాకర్లపల్లి - 15,500.8) శ్రీరామోజు సాహితి మంథని - 60,000.9) ముస్కుల కిషన్ రెడ్డి కన్నాల - 37,000.10) బోగే వెంకటేశం గుంజపడుగు -18,000.11) ముత్యం రాకేష్ గుంజపడుగు - 28,500.12) దూడపాక చంద్రయ్య లక్కేపూర్ - 24,500.13) ముడేతుల రాయమల్లమ్మ చిన్నఓదెల -22,500,14) బడికెల శంకర్ ఉప్పట్ల - 53,000,15) బుద్దార్తి మహేష్ పోతారం - 26,500.16) నక్క రాజేశ్వరి మల్లారం - 29,000.17) చిలువేరి లత మంథని - 37,500.18) మీసాల బక్కమ్మ విలోచవరం - 9,000.19) పుప్పాల రాజయ్య గోపాల్ పూర్ - 15,000.20) పర్శవేన చిన్నమ్మ మంథని - 21,000.21) పల్లె బాపు రచ్చపల్లి - 26,500.22) చంద్రు పద్మ కన్నాల - 47,500.23) సిద్ద శంకర్ , అక్కేపల్లి - 60,000.24) పెయ్యల శ్రీకాంత్ కన్నాల -25,000.25) జంజర్ల రీత్య మంథని - 25,000.26) కెక్కర్ల సత్యనారాయణ్య, రచ్చపల్లి - 60,000,27) ఆసరి రాంతేజ చిల్లపల్లి - 15,500 28) దొంతుల కళావతి మంథని - 40,000.29) దొంతుల కళావతి మంథని - 15,000.

ముత్తారం మండలం సీఎంఆర్ఎఫ్ చెక్కుల వివరాలు:-

1) బియ్యాన శ్రీనివాస్ మైదంబండ - 17,0002) జంబోజు శ్రీనివాస్ ఖమ్మంపల్లి -47,500.3) మూగ రవీందర్ అడవిశ్రీరాంపూర్ - 33,600.4) అనవేన లక్ష్మి ముత్తారం - 35,000,5) తడవేన రమ ముత్తారం - 40,000 6) ఆటల లక్ష్మి మైదంబండ - 32,500,7) చుంచు శివకుమార్ కేశనపల్లి - 41,000.8) బోడ మల్లయ్య పారుపల్లి - 32,500.9) పోసాని పాపయ్య ,కేశనపల్లి - 45,000.

రామగిరి మండలం సీఎంఆర్ఎఫ్ చెక్కుల వివరాలు:-

1) ఉగ్గే రమేష్ రాజాపూర్ - 60,000,2) బెజ్జల ఉపేందర్ , రాజాపూర్ - 60,000.3) రాసబత్తుల రాహుల్ కల్వచెర్ల - 9,500.4) రామగిరి రాజేశం పెద్దంపేట - 36,500.5) నక్క శంకర్ , బేగంపేట - 23,000.6) ఒర్రే దివ్య కల్వచెర్ల - 55,000.7) ముత్యాల మంగ ఆదివారంపేట - 43,000

కమాన్ పూర్ మండలం సీఎంఆర్ఎఫ్ చెక్కుల వివరాలు:-

1) వుండింటి అనసూర్య రొంపికుంట -- 50,000.2) జూల ఓదెమ్మ కమాన్ పూర్ - 60,000.3) బొల్లెపల్లి మల్లేశం గుండారం - 26,500.4) కీసర సదయ్య జూలపల్లి - 22,500.5) బైరి శిరీష కమాన్ పూర్ -- 14,000.6) అనవేన రవి జూలపల్లి -- 60,000.7) తాటికొండ దేవదాస్ కమాన్ పూర్ - 23,500.8) రాధారపు పుల్లమ్మ W/O రాజయ్య కమాన్ పూర్ -- 12,000.

పాలకుర్తి మండలం సీఎంఆర్ఎఫ్ చెక్కుల వివరాలు:-

1) మొహమ్మెద్ సిద్ధికా జాబీన్రా, కన్నాల - 40,000.2) రాచమల్ల రాకేష్ కన్నాల - 30,000.3) బడావత్ రాజేందర్ కన్నాల - 50,000.4) భూక్య జమున కన్నాల - 29,000.

ఇతర మండలాల సీఎంఆర్ఎఫ్ చెక్కుల వివరాలు:-

1) మామిడి శాంత , కొత్తపల్లి (కరీంనగర్) - 35,000.2) తడవేణి రమాదేవి , వావిళ్ళ (జమ్మికుంట) - 60,000.3) మండల గట్టయ్య అడవిశ్రీరాంపూర్ - 18,500.4) సయ్యద్ మొహియుద్దీన్ కరీంనగర్ - 50,000.5) కొప్పుల శ్రీనివాస్ గుంజపడుగు - 40,000.6) గోవిందుల రాజమల్లక్క భూపాలపల్లి - 17,000.7) బొమ్మ బాలయ్య వల్లెంకుంట - 60,000.

పెద్దపల్లి జిల్లాలోని మంథని, రామగిరి, కమాన్ పూర్ మండలాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి (45 చెక్కులకు గాను - 45 లక్షల 05 వేల 220 రూపాయలు) విలువ చేసే చెక్కుల వివరాలు :-

1) మంథని మండలం - కళ్యాణలక్ష్మి (32 చెక్కులు) - 32,03,712/-. .

2) రామగిరి మండలం - కళ్యాణలక్ష్మి (06 చెక్కులు) - 6,00,696/-

3) కమాన్ పూర్ మండలం - కళ్యాణలక్ష్మి (07 చెక్కులు) - 07,00,812/-

మంథని మండలం కళ్యాణలక్ష్మి లబ్ధిదారుల వివరాలు

1) తీగల శాంతమ్మ - మంథని ,2) పురేళ్ళ రజిత - వెంకటాపూర్ ,3) కొట్టె విజయ - మంథని ,4) శిరీశెట్టి పుష్పలత - పుట్టపాక ,5) రాధ అయిందాల - మంథని 6) ఉదరి సుజాత - గుంజపడుగు,7) మంథని రాజ్య లక్ష్మి - నాగారం ,8) రంగు పద్మ - గద్దలపల్లి ,9) నీర్ల నాగలక్ష్మి - మంథని ,10) కొటం లక్ష్మి - విలోచవరం ,11) గూడ రజిత - వెంకటాపూర్ ,12) ధర్మాజీ లక్ష్మి - సిరిపురం ,13) సాదుల రాధ - గుంజపడుగు ,14) బుద్దార్తి రజిత - విలోచవరం ,15) దొబ్బల శంకరమ్మ - లక్కేపూర్ ,16) మద్దెల సరిత - నాగారం ,17) కాట్లపల్లి చిన్న పద్మ - మల్లారం ,18) గుడిపాటి రాధ - సిరిపురం ,19) శీలం లావణ్య - మంథని ,20) ఆకుదారి సరోజన - సిరిపురం ,,21) కాసిపేట సరిత - ఉప్పట్ల ,22) జాడి రాజు (జాడి స్రవంతి ) - ఉప్పట్ల ,23) రామిళ్ల శ్యామల - సిరిపురం ,24) పోయిల లక్ష్మి - పందులపల్లి ,25) మంథని లక్ష్మి - నాగారం ,26) మంథని మల్లేశ్వరి - మంథని ,27) బోగే శ్యామల - గుంజపడుగు ,28) పోయిల శారద - కన్నాల ,29) కుమ్మరి దుర్గమ్మ - అడవిసోమనపల్లి ,30) జంగ లక్ష్మి - వెంకటాపూర్ ,31) పూజారి తిరుపతమ్మ - సిరిపురం 32) మందపు మంగ - అడవిసోమనపల్లి

రామగిరి మండలం కళ్యాణలక్ష్మి లబ్ధిదారుల వివరాలు

1) తొడేటి విజయ - సింగరెడ్డిపల్లి ,2) మరకు లక్ష్మి - బుధవారంపేట ,3) సండేవేన లక్ష్మి - రత్నాపూర్ ,4) గెల్లు విజయ - రత్నాపూర్ ,5) బండారి సునీత - రత్నాపూర్ 6) వీణ. రజియా - న్యూ వకీల్ పల్లి ,

కమాన్ పూర్ మండలం కళ్యాణలక్ష్మి లబ్దిదారుల వివరాలు

1) శిలారపు సుమలత - పెంచికల్ పేట ,2) జంగ లక్ష్మి - ముల్కళ్ళపేట (కమాన్ పూర్ ),3) పిడుగు రమాదేవి - గుండారం ,4) పోలవేణి శంకరమ్మ - పెంచికల్ పేట , 5) ఇజ్జగిరి సౌందర్య - జూలపల్లి ,6) కుందరపు భాగ్య - బుర్రకాయల పల్లి (కమాన్ పూర్ ),7) రామగిరి లక్ష్మి - పెంచికల్ పేట.

## రేవంత్ రెడ్డి పాలనను చూసి మేఘాలు సైతం ముఖం చాటేశాయి

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జనసైన్యం సిటి**

రేవంత్ రెడ్డి పాలనను చూసి మేఘాలు ముఖం చాటేశాయని బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే క్రాప్ హాలిడే ప్రకటించి రైతులకు ఎకరాన 20వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జగిత్యాలలో ఎమ్మెల్సీ ఎల్. రమణ జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత మున్సిపల్ మాజీ చైర్పర్సన్ విజయలక్ష్మితో కలిసి జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వరంగల్ డిక్లరేషన్ భగవద్గీత గా భావించి అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో రైతులు వివక్షకు గురి అవుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన లేదని విమర్శించారు. మెరుగైన పాలనా అందిస్తామని అబద్ధపు హామీలతో అధికారం చేపట్టి, హామీలు మరిచి అసలుకే ఎసరు పెట్టాడుతున్నారని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు అయ్యే పంటలు సాగు చేస్తారని, ప్రభుత్వం వాణిజ్య సంస్థ కాదని,.
ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని సూచించారు. కేంద్రం పై నెపం నెట్టి పంటల కొనుగోలు బాధ్యత నుండి తప్పించుకుంటే బీ ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. రైతులు ధైర్యంగా ఉండాలని మీ వెంట మేముంటామని భరోసా ఇచ్చారు. బీ ఆర్ ఎస్ పార్టీ రైతు పక్షపాతి .కేసీఆర్ ఎవరు ఊహించని రీతిలో రైతు బంధు, రైతు బీమా అమలు చేశారని తెలిపారు. రైతుల పక్షాన, కూలీల పక్షన బీ ఆర్ ఎస్ పోరాడుతుందన్నారు.

## ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి



ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్

**జనసైన్యం సిటి**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మంకమ్మతోట లోని జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ పాల్గొని మాట్లాడారు..ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో విచ్చలవిడిగా కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల పేరిట మోసం చేస్తున్న పరిస్థితి జిల్లా వ్యాప్తంగా ఉందని వారు అన్నారు. నర్సరీ నుండి మొదలు పెడితే పదవ తరగతి వరకు ప్రతి తరగతి లో ఫీజులు ఇష్టానుసారంగా పెంచుకుంటూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న పరిస్థితి నెలకొంది అని అయిన జిల్లా విద్యాశాఖ అధికారికి కనిపించడం లేదా అని వారు వారి పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు యూనిఫామ్ పేరిట ఇష్టానుసారంగా అమ్ముకుంటున్న కానీ అధికారుల కండ్లకు కనిపించడం లేదా అకడమిక్ ప్రారంభం నుండే ఇష్టానుసారంగా వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదో తెలియచేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకుండా కాలయాపన చేస్తూ కార్పొరేట్ పాఠశాలకు కొమ్ము కాస్తూ విద్యా వ్యాపారానికి ప్రోత్సహిస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది అని వారు అన్నారు.అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విఫలమవుతుందని, మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్రవ్యాప్తంగా మూసివేసే ప్రక్రియకు పాల్పడడం సిగ్గు చేటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందనుకుంటే విద్యార్థులను నెట్టేట ముంచిన పరిస్థితి కనబడుతుంది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను పూర్తిగా గాలికి వదిలేసింది ఏమాత్రం కూడా విద్యార్థులను పట్టించుకున్న దాఖలాలు లేవని వారు అన్నారు. ఒకవైపు ప్రభుత్వ విద్యను మరొకవైపు ప్రవేటు విద్యను పూర్తిగా భ్రష్టు పరుస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పరిస్థితి ఉందని విద్యాశాఖ లేకుండా ఇన్ని రోజులు శాఖను నీరుకర్చే ప్రయత్నంగా కనిపిస్తుంది. వెంటనే విద్యాశాఖకు మంత్రి నీ నియమించాలి దానిపైన పర్యవేక్షణ చేసే మంత్రి లేకపోతే ఏ విధంగా విద్యారంగ అభివృద్ధి అవుతుంది అని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక పర్యటనలు ప్రభుత్వ పాఠశాలలో చేయాలి దాంతోపాటు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో తనిఖీలు చేసి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్,జిల్లా కమిటీ సభ్యులు బెజ్జల సన్నిత్,నాయకులు బోయినీ సాయి తదితరులు పాల్గొన్నారు...



## కర్రే రవికి జన్మదిన శుభాకాంక్షలు



## రవీందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు



## పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు

# అన్నారం గ్రామంలో కల్వర్ట్ నిర్మాణం పూర్తి చెయ్యాలని రోడ్డుపై రాస్తారోకో



**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా మనకోండూర్ మండలం అన్నారం గ్రామంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో కల్వర్ట్ నిర్మాణం పూర్తి చెయ్యాలని దాదాపు మూడు గంటలపాటు తెలంగాణ రక్షణ సేన నాయకులు ఎర్రని ఎండలో రాస్తారోకో చేయడంతో పోలిస్ అధికారులు సంఘటన చేరుకుని ఆందోళన విరమించిలని కోరినా టిఆర్ఎస్ వినకపోవడంతో రోడ్డు కల్వర్ట్ నిర్మాణం మొదలు చేస్తామని స్పష్టమైన హామి వస్తేనే ధర్నా విరమిస్తాం అని చెప్పడంతో పోలిసులు కూడ చేసేది ఎమిలేక పోవడంతో మూడు గంటల పాటు రోడ్డు నిర్బదించాడంతో ఇరు వైపులా నాలుగు ఐదు కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ నిలిచిపోవాడంతో పోలీసు వారు రాస్తారోకో విరమించాలని పదే పదే కోరిన ప్రభుత్వం నుండి స్పష్టమైన వచ్చే వరకు ధర్నా విరమించే ప్రసక్తి లేదని ప్రభుత్వం నుండి హామి వచ్చే వరకు మా పోరాటం కోనసాగుతుందని చెప్పడంతో స్థానిక CI శ్రీలత సంబంధిత అధికారుల రాజు తో పోన్ లో మట్లడించిన వినకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారు తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ తో స్పీకర్ ఫోన్ లో మాట్లాడి వారం రోజులలో సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాను ఆందోళన విరమించాండి నేను ముందుండి నిర్మాణం మొదలు పెట్టిస్తాను. పరిష్కారం చెయ్యకపోతే నేను కూడ మీతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తాం అని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించాడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ మానకొండూరు నుండి అన్నారం, లలితాపూర్, పోచంపల్లి మార్గాల్లో ఉన్న కల్వర్టులు అద్వానంగా మారి ఘోర ప్రమాదాలకు నిలయాలుగా మారినాయి ముఖ్యంగా అన్నారం కల్వర్టు వద్ద కార్లు, లారీలు, బస్సులు, బైకులు ప్రమాదానికి గురికాని రోజంటూ లేదని. మానకొండూరు నుండి శ్రీనివాస్ నగర్, జగ్గయ్యపల్లి, లింగపూర్, వెల్ది, లక్ష్మీపూర్, వేగురుపల్లి, ఊటూర్ వరకు సుమారు 20 కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా గుంతల మయమైందనిదీనివల్ల ద్విచక్ర వాహనదారులు, కార్లు, బస్సుల ప్రయాణికులు గత 10 సంవత్సరాలుగా తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారని వారు అన్నారు. గతంలో డిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కవ్వంపల్లి సత్యనారాయణ ఇదే విషయంలో అనేక ఆందోళన చేసి ఎమ్మెల్యేగా గెలిచి అధికారంలోకి రాగానే రోడ్లన్నీ బాగు చేస్తామని మాటలు చెప్పి ఇప్పుడు మాత్రం ప్రజలను గాలికి వదిలేశారని వారు అన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఈ రోడ్లను ఎందుకు బాగు చేయలేదో చెప్పలని వారు అన్నారు. రోడ్లు ఇంత దారుణంగా తయారవడానికి ఇసుక మాఫియా కూడ ఒక కారణమని ఆరోపించారు. రోజు సుమారు 400 నుండి 500 ట్రాక్టర్లు, ఇసుక క్వారీలకు చెందిన వందలాది లారీలు ఓవర్ లోడ్‌తో ఇష్టానుసారంగా ఈ రోడ్లపై వెళ్లడం వల్లే ఉన్న కాస్త రోడ్లు కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయని వారు అన్నారు. మరోవైపు మండలంలో రోడ్లు ఇంత అధ్వానంగా ఉంటే బీఆర్ఎస్ నాయకులు ఏం చేస్తున్నారని గుంజపడుగు హరిప్రసాద్ ప్రశ్నించారు. రెండేళ్లు గడుస్తున్నా ఎందుకు రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు చేయడం లేదని, కాంగ్రెస్ నాయకులతో మండల నాయకులు ఏమైనా లోపాయికారి ఒప్పందాలు చేసుకున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మానకొండూరు మండలంలోని రోడ్లను వెంటనే బాగు చేయాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకురాలు కొలిపాక గౌతమి, గ్రామ నాయకురాలు కుసుంబ మంజుల రెడ్డి, తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు లింగంపల్లి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి మానకొండూర్ ఇంచార్జ్ బుడిగె పరశురామ్ గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు అంకం శివరాణి, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బండమీద అంజయ్య, చంటి శ్రీనివాస్, భాషవేణి రాజేందర్, నూతి సాయి చరణ్, మడిపెల్లి వినీత్, లింగంపల్లి శ్రీనివాస్, జంగ అపర్ణ, కుతాడి రజిత, నవ్య, కొండపాక రాకేష్ కొత్తూరు రఘు, ఎండి హుస్సేన్, గర్షగుర్తి విద్యాసాగర్, ఆసియా సుల్తానా, కొరిమి పద్మ, గాజుల నవ్య తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి తహశీల్దార్ బదిలీ తో సర్వత్రా సంబరాలు




**జనసైన్యం సిటి**

చిగురుమామిడి తహశీల్దార్ ముద్దసాని రమేష్ బాబు బదిలీ కావడంతో మండల ప్రజలు రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తు సంబరాలు జరుపుకున్నారు. రెండేళ్లుగా చిగురుమామిడిలో తహశిల్దార్ గా పనిచేసిన రమేష్ బాబు పనికో రేటు కట్టి అందినకాడికి దండుకుని మండల ప్రజలను పరేషాన్ చేశాడనే విమర్శిలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అలాంటి వ్యక్తి బదిలీ కావడంతో మండల ప్రజలు ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. బిఎస్పీ కార్యకర్తలు తహశిల్దార్ కార్యాలయం ముందు టపాసులు కాల్చారు. స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. బిఆర్ఎస్ తోపాటు ఇక వామపక్ష పార్టీలకు చెందిన కార్యకర్తలు తహశిల్దార్ రెండేళ్ళ పాలనపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఊరికి ఒక ఏజెంట్ ను పెట్టుకొని అక్రమంగా డబ్బులు వసూలు చేసి డబ్బులు ఇచ్చిన వారి పనులు మాత్రమే చేశాడని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులతో పాటు అధికార పార్టీ నాయకులు సైతం ఆ తహశిల్దార్ బాధితులు అయ్యారంటే ఆయన ఎంత ఘనుడో అర్థమవుతుంది. రాజకీయ పార్టీలతో పాటు ప్రజలు తహశిల్దారు తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ బదిలీని పురస్కరించుకొని సంబరాలు జరుపుకోవడం చూసి, బదిలీపై గంగాధర కు వెళు తున్నట్లు తెలిసి అక్కడి ప్రజలు రమేష్ బాబు తమకు వద్దంటు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముందు మొరపెట్టుకున్నారట. చిగురుమామిడి ప్రజలను ఇబ్బందుల గురిచేసిన తహశిల్దార్ ను ప్రజాక్షేత్రంలో ఉంచకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఏ ఉద్యోగి అయిన బదిలీ అయితే తోటి ఉద్యోగులు స్థానిక ప్రజలు సత్కరించి వీడ్కోలు పలుకుతారు. కానీ చిగురుమామిడిలో పనిచేసిన తహశిల్దార్ రమేష్ బాబుకు మాత్రం విమర్శలే మాలగా, టపాసుల మోత బ్యాండ్ మేళగా, స్వీట్ల పంపిణే విందుబోజనంగా మారింది. ఇలాంటి తహశిల్దార్ ను తమ జీవితంలో చూడలేదని చిగురుమామిడి మండల ప్రజలతో పాటు రాజకీయ పార్టీల నేతలు ప్రజాప్రతినిధులు తెలిపారు. అంతటి ఘనకీర్తిగల తహశిల్దార్ కు పోస్టింగ్ ఇస్తారా? లేక ప్రజల నుంచి వ్యక్తమవుతున్న విమర్శలు ఆరోపణల నేపథ్యంలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటారా? అని జనం ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

# యోగాస్త్రం



ఆది
యోగి నుంచి..
ఏఐ మనిషి వరకు..
అల్బర్ట్ ఐన్‌స్టీన్ నుంచి..
నరేంద్ర మోదీ వరకు..
పరంపరగా సంక్రమించిన..
శరీరాన్ని చురకత్తిలా మార్చే..
మానవాళి ఆరోగ్య నగ..
అందరి చేతుల్లో మంత్రదండం
అమోఘ అమృత యోగాస్త్రం !
దృఢమైన శరీరం
ఈర్ష్యాజనక సౌష్టవం
మానసిక ఆహ్లాదం
గుండె నిండా ధైర్యం
చక్కటి చిక్కటి ఆరోగ్యం
సంపూర్ణ ఆయుష్షు భాగ్యం
అన్నీ గంపగుత్తగా దొరికే జాగా..
భారతావని అందించిన యోగ !
యోగాస్త్ర అలవాట్లు
శ్రేయస్సును వర్షించే వరాలు
యోగాసనాల అభ్యాసాలు
ప్రాణాయామ ప్రయోగాలు
ధ్యానాల మనో తపస్సులు
సకలం పరమాత్మ ప్రసాదాలు !
ఆత్మ శుద్ధికి చిరునామాలు
ప్రశాంతతకు రాజమార్గాలు
ఒంటికి వ్యాయామ యోగాలు
ఉచ్ఛ్వాస నిశ్వాసాలపై పెట్టే గురి
కదలికల్ని అదుపు చేసే మది
బహిష్కరించు ఆరోగ్యాల సిరి !

మధుపాళీ

## గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడి గా ఎడిపెళ్ళి మురళి



**జనసైన్యం సిటి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ 2026-27 నూతన కార్యవర్గం శనివారం ఏర్పాటు జరిగింది. 16 కుల సంఘాల సభ్యుల సమావేశం అనతరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా ఎడిపెళ్ళి మురళి,ఉపధ్యక్షుడీగా మెగిలి దేవదాస్ ,కోశాధికారి గా అన్నరపు రాజరెడ్డి,రెటర్ గా పెంట మహేష్ లను ఎకగ్రివంగా ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులు గా అంకతి రాజలింగం,కుమ్మరిపెళ్ళి మల్లేశం, పల్లి పెద్దులు,జిల్లా అనందం,అల్లెపు మహేష్, మాలేపు లక్ష్మణ్, సిలివేరి మహేష్,అక్కపెళ్ళి గంగాధర్,కనపర్తి నరేష్,పట్నం నర్సయ్య,గుడ్ల శ్రావణ్,మగ్గిడి గంగాధర్లు నియమకం అయ్యారు. అనతరం గ్రామం లోని అతిపురతన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలయం లో ప్రత్యేక పుజలు నిర్వహించారు. అర్చకులు పాలిక మణిదిపక ఆచార్య ప్రత్యేక అర్చనలు చేసి ఆశీర్వచనం చేశారు. నుతనం గా ఎన్నికైన అభివృద్ధి కమిటీని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.నుతనగా నియమకం అయిన కార్యవర్గం సవత్సరం పాటు గ్రామ అభివృద్ధి కోసం కృషిచేస్తుతుంది.

గ్రామాభివృద్ధి నిరంతరం కృషిచేస్తా....అధ్యక్షుడు ఎడిపెళ్ళి మురళి

వేములకుర్తి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ గ్రామాన్ని అన్నికుల సంఘల, పార్టీల నాయకుల సహకారంతో ప్రజల అభివృద్ధి రైతుల సమస్య ల పరిశారం కోసం ముందుండి గ్రామాన్ని రంగాల్లో అభివృద్ధి జరిగేలా చూస్తు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తాను.

అధ్యక్ష కార్యవర్గ సభ్యులకు సన్మానం.....

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో 2026-27 సంవత్సరం కోసం నియామకమైన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎడిపెళ్ళి మురళి,ఉపధ్యక్షుడు మెగిలి దేవదాస్,కోశాధికారి అన్నరపు రాజరెడ్డి, రైటర్ పెంట మహేష్ గౌరవకమిటి సభ్యుల ను యామపుర్ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న, సర్పంచ్ తరి రామనుజం,ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య, ఆలయ కమిటీ చైర్మన్ కోటగిరి కిరణ్ ,మాజీగ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుమ్మల గంగన్న,ఎడిపెళ్ళి గంగరెడ్డి,నాయకులు పెంట లింబద్రి,వార్డు సభ్యులు దోనికెన రాజెష్ గ్రామస్తులు ,యువకులు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాధారపు ప్రకాష్, బురి లక్ష్మీనారాయణ, ఎడిపెల్లి శ్రీనివాస్,పుప్పాల రాజేష్,కోత్తురి ఉదయ్ ,రౌతు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ వృక్షానికి కనిపించని తల్లి వేరు నాన్న

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

కుటుంబ వృక్షానికి కనిపించే కాండం అమ్మ

**(21 జూన్ “ప్రపంచ పిత్రు దినోత్సవం” సందర్భంగా)**



అయితే కనిపించని తల్లి వేరు నాన్న. కుటుంబాభివృద్ధి యంత్రానికి ఇం'ధనం' నాన్న. సంతానాభివృద్ధికి మార్గదర్శి తండ్రి. కుటుంబ గౌరవ దీపానికి చమురు నాన్న. పుస్తక జ్ఞానం లేకపోయినా లోకజ్ఞానం బోధించే మేధావి నాన్న. నాన్న వేలు పట్టుకొని నడక, నడత నేర్పిన పిల్లలు రేపటి తరానికి బాధ్యత కలిగిన పౌరులుగా ఎదుగుతారు. నాన్న భుజం వంశ భారాన్ని మోసే అలసట ఎరుగని వాహనం. కుటుంబ దేహానికి వెన్నెముక నాన్న. అమ్మతో కలిసి అమృతాన్ని వితరణ చేసే అమాయక త్యాగజీవి నాన్న. నాన్న ఓ ఆత్మీయ నేస్తం, ఓ ఆపన్నహస్తం. నాన్న జీవితం కుటుంబ దేహానికి రక్షణ కవచం. తండ్రి త్యాగం అనన్య సామాన్యం, ప్రశంస కోరని జీవితం. పిల్లల కంటికి రెప్ప నాన్న. బోధనలో ఓ మౌన రుషి. సాధనలో నైపుణ్య అనంత శక్తివంతుడు. నాన్న చెమట ఇంటి దీపానికి చమురు, కాలి బూడిదలుతూ తరిగే నూలు వత్తి. నాన్న మనసు దూదంత మెత్తన, పాలంతో తెల్లన. అవసరమైతే ఆయన ఆవేశం పిల్లలపై కుమ్మరించే శ్రేయో వర్షం. కుటుంబ లతకు పందిరి నాన్న. ఎదిగే సంతాన మొక్కలకు తనో ట్రీగార్డ్. నాన్న శ్వాస కుటుంబ క్షేమమే. కుటుంబ కాయానికి నాన్నే ప్రాణవాయువు. తను కరుగుతూ కుటుంబంలో వెలుగులు పంచే కొవ్వత్తి నాన్న. నాన్న జీవితం కుటుంబ సంక్షేమానికే అంకితం. ప్రేమల ఊటబాయి, అనురాగ బంధాల అక్షయపాత్ర నాన్న. తన తనువు అలసిపోయినా, తన పిల్లల నవ్వుల వర్షంలో శక్తిని తిరిగి పుంజుకొని బేషరతుగా సర్వస్వం ధారపోసే నాన్న జీవితం హిమాలయ శిఖరమంత మహోన్నతం. అయిన జీవితం ఓ ఆదర్శ దీపస్తంభం. పిల్లల పెంపకంలో ఓ పరిపాలనాదక్షుడే కాదు, పిల్లలు దారి తప్పినపుడు ఆయన ఓ చంఢశాసనుడు కూడా.

**ప్రపంచ పిత్రు దినోత్సవం-2026 ఇతివృత్తం :**

నాన్న ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ పౌర సమాజం ప్రతి ఏట జూన్ మాసంలో 3వ ఆదివారం రోజున, అనగా 21 జూన్ 2026 “ప్రపంచ పిత్రు దినోత్సవం” లేదా “వరల్డ్ ఫాదర్స్ డే” నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ పిత్రు దినోత్సవం-2026 ఇతివృత్తంగా “తండ్రులు: బలమైన మార్గనిర్దేశనాలు, భవిష్యత్తు నిర్మాణాలు” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. మన హిందూ సమాజంలో కుటుంబానికి పెద్ద దిక్కు నాన్న. అమ్మ నాన్నలు ఆది దేవతలు, అలసిపోని ధన్యజీవులు. కుటుంబ బండికి రెండు చక్రాలు అమ్మానాన్నలు. కుటుంబ బతుకు బండిలో పయనించే చిన్నారులు పిల్లలు. నాన్న త్యాగాలను గుర్తు చేసుకోవడం, వారి కాళ్లు కడిగి నెత్తిన పోసుకొని, మనసారా కృతజ్ఞతలు తెలియజేయడం, పుష్ప మాలలతో కొలుచుకోవడం, కానుకలు అందజేయడం, కుటుంబమంతా కలిసి గడపడం, నాన్నతో కలిసి సంతోషంగా గడపడం, చిన్ననాటి జ్ఞాపకాల మూట అయిన ఆల్బమ్ చూసుకుంటూ బాల్యాన్ని గుర్తు చేసుకోవడానికి ప్రపంచ పిత్రు దినోత్సవ వేదికలు పని చేస్తాయి. రెక్కలొచ్చిన బిడ్డలు జీవనోపాధులను వెతుక్కుంటూ వెళ్లి పోవడాన్ని చూస్తూ, గుండె నిండా కన్నీటిని దాచుకొని, వీడ్కోలు చేప్పే నాన్న మనో లోతులు ఎవరికీ అందనంత దూరం. పాశ్చాత్య సంస్కృతిలో నాన్నను కలిసే రోజుగా పిత్రు దినోత్సవం ఉపయోగపడినా, భారతీయ సంస్కృతిలో నాన్నను మరిచిన రోజుండదు, తలవని క్షణ ముండదు.

**అమ్మానాన్నలు ఆది దేవతలు:**

అమ్మ జన్మనిస్తే, నాన్న ఆ జీవితానికి పరమార్థం ప్రసాదిస్తాడు. అమ్మ ఇంటిలో తొలి అడుగులు వేయిస్తే, నాన్న ప్రగతి పథం చూపు మార్గదర్శి. అమ్మ తొలి పలుకులు నేర్పితే, నాన్న జీవిత పాఠాల విలువల రసం నూరి పోస్తాడు. నాన్న లేనిదే పుట్టుక లేదు. అమ్మనాన్నల అన్యోన్యతే పిల్లల సంతోషాల కోవెల. ఆది గురువు అమ్మ, లోక జ్ఞాన బోధకుడు నాన్న. నాన్న స్థానం ఎవరూ భర్తీ చేయలేని నిరుపమాన అద్వితీయ పాత్ర. నాన్న లేని ఇల్లు గాఢాంధకారం. చీకట్లను పారద్రోలే ఉషోదయ కిరణం నాన్న. కుటుంబ పుస్తకంలో నాన్నే అక్షరం, పదం, భావం. నాన్న త్యాగానికి తత్సమాన్ని లేదు, నాన్న పాత్రకు ప్రత్యామ్నాయం లేదు. తండ్రి మదిలో పిల్లలు మెదలని రోజుండదు. పిల్లలు తింటే నాన్న కడుపు నిండుతుంది. ఆపదలో అమ్మ అందరి ముందు కన్నీరు పెడితే, నాన్న తెర వెనుక దుఃఖిస్తాడు. తండ్రి కంటికి కునుకుండదు, పురుషుడి జన్మకు నాన్న పదమే పరిపూర్ణం. పిల్లల రెక్కలకు ఎగరడం నేర్పే బుద్ధిజీవి నాన్న. నవ్వుల పరదాలతో బాధల్ని కప్పేసి, కన్నీటిని చెమటగా మార్చి, తన వారి కోసం జీవించే ధన్యజీవి పిత. నాన్న హృదయం ఆకాశమంత మహోన్నతం, సాగరమంత లోతైన అవయవం.

**నాన్నే మన సూపర్ హీరో :**

నాన్న రుణం తీర్చుకోలేనిది. నాన్న అయిన తర్వాతనే నాన్న విలువ తెలుస్తుంది, ఆయన మానసిక స్థితి అర్థం అవుతుంది. బాధ్యత వలలో చిక్కినా, నిబ్బరంగా కనిపిస్తూ, సవాళ్లను అధిగమిస్తూ, రక్తాన్ని చెమటగా మార్చుతూ, అవిశ్రాంతంగా ఒంటరి పోరాటం చేసే త్యాగశీలా నాన్న. వృద్ధాప్యంలో పిల్లల ఉన్నతే నాన్నకు సంతోష కారణం. వృద్ధాప్యంలో నాన్నకు మనం ఊత కర్ర అవుదాం. మన ముందు నిలిచిన అమ్మానాన్నలు ఆదర్శ దైవాలు. నాన్నే మన సూపర్ హీరో, ఆయన లేని జీవితం జీరో. నాన్న లేని జీవితం చుక్కాని లేని నావ. అమ్మానాన్నలు సృష్టించిన హద్దులు లేని ప్రేమ సామ్రాజ్యంలో సంతోషంగా, స్వేచ్ఛగా, బాధ్యతతో ఎదగడం నేర్చుకుందాం. నిత్యం ఆది దేవతలను మదిలో తలుచుకొని దిన చర్యను ప్రారంభిద్దాం.

నేటి సమాజంలో అమ్మనాన్నలను ఇంట్లోంచా గెంటేయడం, వృద్ధాశ్రమాల్లో బలవంతంగా చేర్పించడం, పిత్రు దేవతను చులకనగా చూడడం లాంటి అమానవీయ పోకడలు చూడాల్సి రావడం దురదృష్టకరం.

## 26వ డివిజన్ సుభాష్ నగర్‌లో రూ.30.50 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరపాలక సంస్థ 26వ డివిజన్ సుభాష్ నగర్‌లో రూ.30.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ కోలాగాని శ్రీనివాస్ , స్థానిక కార్పొరేటర్ ఓ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. సుభాష్ నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, కల్వర్టు నిర్మాణ పనులను వారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, 26వ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్, సుభాష్ నగర్, ముదిరాజ్ కాలనీ, బుట్టి రాజారాం కాలనీ తదితర ప్రాంతాల్లో విస్తారంగా ఉన్న రోడ్లు, డ్రైనలను నూతనంగా నిర్మించి సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి, నగరపాలక సంస్థ నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి, కో-ఆప్షన్ సభ్యురాలు చిగురు వెంకటమ్మ, డివిజన్ పెద్దలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తిరుపతికి జన్మదిన శుభాకాంక్షలు



రమేష్ పటేల్ కు జన్మదిన శుభాకాంక్షలు



సోమినేని తిరుపతికి జన్మదిన శుభాకాంక్షలు

# ఆరోగ్య యోగం కోసం యోగాభ్యాసం

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

(21 జూన్ "అంతర్జాతీయ యోగా దినోత్సవం" సందర్భంగా)



అష్టఐశ్వర్యాలు, విలాసవంతమైన సౌకర్యాలు ఎన్ని ఉన్నా ఆరోగ్యం జతకూడని జీవితాలు దుర్భరమే కదా. అనారోగ్యం చుట్టుముట్టినపుడు ఆరోగ్యం ప్రాధాన్యత అవగతం అవుతుంది. లక్షల ఖరీదైన మంచం, పరుపులు ఉన్నప్పటికీ పడుకోగానే నిద్రరాని వారు అభాగ్య నిరుపేదలే అవుతారు. ఔషధాలు కొనవచ్చు కాని, ఆరోగ్యాన్ని కొనలేము అన్నటికీ. ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య సంరక్షణకు గొడుగులు పట్టాలి. నిత్యం ఓ గంట లేదా అరగంట ఆరోగ్య భాగ్యానికి కేటాయించాలి. జ్వరం లేకపోవడం ఆరోగ్యంగా ఉన్నట్లు కాదని తెలుసుకోవాలి. 'యోగా' అనే పదానికి అర్థం 'ఐక్యత' లేదా 'కలయిక' అని తెలుసుకోవాలి. ఒక వ్యక్తి శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా, భావోద్వేగభరితంగా, సామాజికంగా, సాంస్కృతికంగా సమతుల్యంగా ఉన్నపుడే పూర్తి ఆరోగ్యం, శ్రేయస్సు (వెల్-బీయింగ్) ఒనగూడుతుందని ఐరాస - డబ్ల్యూహెచ్ఓ నిర్వచించింది. సనాతన భవ్య భారతానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని బహుకరిస్తున్న యోగా నినాదంగా "సర్వే సంతు నిరామయ (రోగాలకు దూరంగా ప్రజానీకం)" ధ్వనిస్తున్నది.

**ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగాభ్యాసం:**

సనాతనం భారత నాగరికత ప్రపంచ మానవాళికి అందించిన దివ్య ఆరోగ్య అస్త్రంగా "యోగా ప్రక్రియ" నేడు ప్రపంచవ్యాప్తంగా బహుళ ప్రచారం పొందుతున్నది. శాస్త్రీయ పద్ధతుల్లా శరీర అవయవాల కదలికలు, శ్వాస క్రియలు, ఏకాగ్రతకు ఉపకరించే శారీరక-మానసిక శ్రేయస్సు కోసం పాటించే అభ్యాసాలను వివరించే శాస్త్రమే "యోగా ప్రక్రియ" అని అర్థం చేసుకోవాలి. యోగా ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 21 జూన్‌న "అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఇంటర్నేషనల్ యోగా డే)" పాటించుట 21 జూన్ 2015 నుంచి ఆనవాయితీగా మారింది. అనారోగ్యాల నుంచి ఆరోగ్యం వైపు, ఆరోగ్యాన్ని ఆలింగనం చేసుకోవడం, మానసిక వికాసం పొందడం, పూర్తి మానవ శ్రేయస్సుకు ఉపకరించడమే లక్ష్యంగా యోగా వినియోగపడుతున్నది. అంతర్జాతీయ యోగా దినోత్సవం-2026 ఇతివృత్తంగా "ఆరోగ్యకర వృద్ధాప్యం కోసం యోగాభ్యాసం (యోగా ఫర్ హెల్తీ ఏజింగ్)" అనబడే అంశాన్ని ఎంపిక చేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. పర్యావరణ ఆరోగ్యంతో మానవాళి ఆరోగ్యం ఆధారపడి ఉందని, భూమాతను పరిశుభ్రంగా ఉంచినపుడే జీవకోటి ఆరోగ్యం సిద్ధిస్తుందని మనకు తెలుసు. యోగాభాస్యం చేసుకుంటూ, భూగ్రహం కాలుష్యన్ని కట్టడి చేసుకుంటూ మానవాళి ఆయురారోగ్యాలతో జీవితాలను కొనసాగించాలని ఈ వేదిక ప్రచారం చేస్తున్నది.

**యోగాశాస్త్ర బహుళ ప్రయోజనాలు:**

యోగాభ్యాసం ఆచరించిన వారికి శరీర అవయవాలు తేలికగా కదలడం, శరీరం దృఢ పడడం, కండరాలు-కీళ్లు బలపడడం, అవయవ సమతుల్యత/సమన్వయం పెరగడం, హృదయ ఆరోగ్యం మెరుగుపడడం, శ్వాస క్రియ గాడిన పడడం, పలు రకాల నొప్పులు తగ్గడం, జీవనశైలి రుగ్మతలైన బిపీ-షుగర్లు అదుపులో ఉండడం లాంటి శారీరక ప్రయోజనాలు కలుగుతాయి. వీటికి తోడుగా ఒత్తిడి-ఆందోళన-ఆవేదనలు తగ్గడం, మూడ్ స్థిరంగా ఉండడం, నాణ్యమైన నిద్ర రావడం, ఏకాగ్రత-స్పష్టత పెరగడం, భావోద్వేగ నియంత్రణ ఫలించడం, మానసిక ప్రశాంతత ఒనగూడడం లాంటి మానసిక ప్రయోజనాలు యోగాభ్యాసం వల్ల కలుగుతాయి. ఇలా శారీరక సమతుల్యతతో మానసిక సమన్వయం కూడా జతకూడితే పూర్తి శ్రేయస్సు కలుగుతుందనితెలుసుకోవాలి. వీటికి తోడుగా యోగా బోధనలో భాగంగా కాలుష్యరహిత జీవన విధానం కూడా పరిచయం చేయడం జరుగుతుందని తెలుసుకోవాలి. ఎముకలకు సంబంధించిన చికిత్సలు, స్ట్రోక్ రికవరీ, దీర్ఘకాలిక బెడ్ రెస్ట్ తీసుకోవడం, నొప్పులకు వైద్యం, క్యాన్సర్ రికవరీ, ప్రసవం అయిన అనారోగ్య తల్లులు లాంటి వారు పరిమిత స్థాయిలో నిపుణుల సమక్షంలో యోగా పాటిస్తే ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలుసుకోవాలి.

**అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు:**

తొలిసారి యోగా చేస్తున్న వ్యక్తులకు పరిచయం చేసే యోగాసన ప్రక్రియల్లో తాడాసనా, బాలాసనా, భుజంగాసనా, మార్జరియాసన-బిటిలాసనా, సుఖాసనా, సేతుబంధాసనా లాంటివని బహుళ ప్రచారం పొందాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేదికగా స్థానికంగా యోగా శిబిరాల నిర్వహణ, ఆన్‌లైన్ తరగతులు, హరిత యోగా, మాస్ యోగా, శ్వాసక్రియ అభ్యాసాలు, యోగా ప్రయోజనాల పట్ల అవగాహనలు-కార్యశాలలు-సదస్సులు, యోగా ప్రక్రియలో దాగిన అనంత శక్తిని వివరించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించాలి. రోజూ గంట తరబడి సమయం వెచ్చించాల్సిన పని లేదని, కనీసం 30 నిమిషాల యోగా ఏకాగ్రత సరిపోతుందని మనందరం తెలుసుకోవాలి.

ఒకే సారి ఒక భంగిమ, ఒక శ్వాస, ఒక కదలిక చేయడమే యోగా ప్రక్రియకు పునాది.ఆరోగ్యకర ధరిణితో మానవుడు స్నేహం చేసినపుడే జీవకోటి సంపూర్ణ ఆరోగ్యం ఫలిస్తుందని తెలుసు కోవాలి. యోగాకు మన జీవనశైలిలో తగు సమయాన్ని ఇవ్వాలి, సంపూర్ణ శ్రేయస్సును పొందాలి.

# ఏబీసీ కిడ్స్ ప్లే స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

జనసైన్యం సిటి



కరీంనగర్ నగరంలోని అలకాపురి కాలనీలో ఉన్న ABC Kids Play School లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ శ్రీ గండ్ల మనోజ్ కుమార్ , హెడ్‌మిస్ట్రెస్ శ్రీమతి భవిత మేడమ్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన కరెస్పాండెంట్ శ్రీ మనోజ్ కుమార్ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వరమని పేర్కొన్నారు. నేటి ఆధునిక జీవనశైలిలో పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే యోగా ఎంతో అవసరమని అన్నారు. యోగా ద్వారా శరీర దారుఢ్యం పెరగడంతో పాటు మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని, ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వంటి మంచి లక్షణాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. హెడ్‌మిస్ట్రెస్ శ్రీమతి భవిత మేడమ్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే పిల్లల్లో ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించడానికి యోగా ఒక ఉత్తమ సాధనమని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించడం ద్వారా విద్యార్థులు చదువులో మరింత మెరుగైన ఫలితాలు సాధించగలరని చెప్పారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సమతుల్యతను పెంపొందించే జీవన విధానమని వివరించారు.అనంతరం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు తాడాసనం, వృక్షాసనం, భుజంగాసనం, వజ్రాసనం, పద్మాసనం, ప్రాణాయామం తదితర యోగా ఆసనాలను ప్రదర్శించారు. చిన్నారులు ఎంతో ఉత్సాహంగా యోగా కార్యక్రమాల్లో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రదర్శనల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం యోగా సందేశాలతో అలంకరించబడగా, విద్యార్థులు యోగా ప్రాముఖ్యతను తెలియజేసే నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రతిరోజూ కనీసం 20 నిమిషాల పాటు యోగా సాధన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు యోగా పట్ల ఆసక్తిని కలిగించడం ప్రధాన ఉద్దేశ్యమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ఉపాధ్యాయులు, సిబ్బంది విశేష కృషి చేశారు.

"యోగాతో ఆరోగ్యం -- ఆరోగ్యంతో ఆనందం" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రశంసలను అందుకుంది.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన ఫోన్ నెంబర్ 9246966660






## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం






ప్రవీణ్ కు జన్మదిన శుభాకాంక్షలు



రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు

# పట్టణంలో బంగ్లాలే పిట్ట గుళ్ళు




పట్టణంలో పక్షులకు నిద్రించడానికి సరైన చెట్లు లేక పిట్టగూళ్ళు ఏర్పరచుకుంటే రక్షణ లేక రాత్రివేళ కరీంనగర్లోని టెలిఫోన్ భవన్ పై నిద్రిస్తున్న పక్షులు.

# సుస్వర సంగీతాన్ని ఆస్వాదించని వారుండరు కదా !

### (21 జూన్ "ప్రపంచ సంగీత దినోత్సవం" సందర్భంగా)

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి




"శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తల గానస్రవంతో ఫణిః" అని ఆర్యోక్తి. అనగా శిశువులు, పశువులు, పావులు కూడా సంగీతాన్ని ఆస్వాదిస్తాయి. మానసిక స్థితిని నియంత్రించడానికి సంగీతం ఒక గొప్ప మార్గం. ఆది ప్రణవనాదమైన "ఓంకారం" నుంచి సంగీతం ఉద్భవించింది. సంగీత సాధన ద్వారా ఏకాగ్రత, మేధో వికాసం పెరుగుతాయి. సంగీతం ఓ విశ్వ భాష. సంగీతానికి పేద ధనిక, కుల మతాల, ప్రాంత, సరిహద్దులు, సాంస్కృతులు, వర్ణ-వర్గ వివక్షలు, భాషా బేధాలు ఉండవు. సుస్వర సంగీతం అందరినీ అలరిస్తుంది. సంగీత సాధన ఓ దివ్య తపస్సు. సంగీత సాగరంలో ఈదిన వారికి శారీరక, మానసిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక, సామాజిక సమతుల్యత సిద్ధిస్తుంది. కష్టాల నుంచి సుఖాలకు, మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత వైపుకు, చీకటి నుంచి వెలుతురు వైపుకు నడిపించే పవిత్ర మాద్యమమే సంగీతం అవుతుంది. సంగీత విద్వాంసులు, సంగీతాన్ని వృత్తిగా చేపట్టిన వారు, సంగీత పాఠశాలలు, ఆర్కెస్ట్రా సమూహాలు, సంగీతాభిమానులను ఏకం చేసే కార్యక్రమాలు నిరంతరం జరగాలి. ఓ భాషకంటూ లేని మహాద్భుత మాద్యమంగా సంగీతం మనసును ఉల్లాస పరిచి మానసిక ఆరోగ్యాన్ని పెంచుతుంది.

**ప్రపంచ సంగీత దినోత్సవం-2026:**

ప్రపంచ మానవాళిని ఏకం చేస్తున్న శక్తివంతమైన సాధనం అయిన సంగీతం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, సంగీత సాధనకు ప్రోత్సహించడం, సంగీత విద్వాంసులను సన్మానించుకోవడం లాంటి పవిత్ర కార్యక్రమాలను నిర్వహించడానికి 1982 నుంచి ప్రతి ఏట 21 జూన్ రోజున "ప్రపంచ సంగీత దినోత్సవం (వరల్డ్ మ్యూజిక్ డే)" నిర్వహించడం సముచితంగా ఉన్నది. శాస్త్రీయ సంగీత స్వరాలు తెలియకపోయినా దానిని ఆస్వాదించడం మనకు తెలుసు. ప్రపంచ సంగీత దినోత్సవ వేదికగా సంగీత పోటీలను నిర్వహించడం, సంగీత విద్వాంసుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, సామాన్యులకు సంగీత శక్తిని వివరించడం, సరి కొత్త సంగీత ప్రయోగాలు చేయడం, సంగీత నైపుణ్యాలను వినిమయం చేసుకోవడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. ప్రపంచ సంగీత దినోత్సవం-2026 ఇతివృత్తంగా ప్రత్యేక అంశం నిర్ణయించనప్పటికీ "పౌర సమాజ ఐక్యతకు వారధి, సంతోషాల వ్యాప్తి మాధ్యమం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

**భారతీయ శాస్త్రీయ సంగీతం:**

భారతీయ సంగీత ప్రపంచంలో స్వరాల అమరికలను రాగాల రూపంలో వ్యక్తం చేస్తారు. సప్తస్వరాలైన స,రి,గ,మ,ప,ద,ని ఆధారంగా మన సంగీతం సుసంపన్నం అవుతున్నది. భారతీయ సంగీతంలో 72 మేళకర్త రాగాలు ప్రాథమికమైనవి. వీటి నుంచే అనేక జన్య రాగాలు ఉద్భవించాయి. బైరవి, భైరవ్, యమన్, భూపాలి, ఖమాజ్, దేస్, దుర్గ, బృందావనిసారంగ్ లాంటి పలు ముఖ్య రాగాలు ఉన్నాయి. భారతీయ శాస్త్రీయ సంగీతం హిందూస్తానీ, కర్ణాటక అనబడే రెండు ప్రధాన రకాలుగా విభజించబడింది. వీటికి తోడుగా ఆధునిక భారతం జానపద, భక్తి, భాంగ్రా, సినీ సంగీతం, రాక్, పాప్, బ్లూస్, జజ్ లాంటిఅనేక సంగీత రకాలు పుట్టుకు వస్తున్నాయి. ప్రముఖ భారతీయ సంగీతాన్ని సుసంపన్నం చేసిన విద్యాంసుల జాబితాలో పండిట్ రవిశంకర్, లతా మంగేష్కర్, ఏ ఆర్ రహెమాన్, ఆర్డీ బర్మన్, పండిట్ భీంసేన్ జోషి, హరిప్రసాద్? చౌరాసియా, ఉస్తాద్? బిస్మిల్లా ఖాన్, వినాయకరామ్, పండిట్ శివకుమార్ శర్మ లాంటి ఎందరో ఉన్నారు. భారతీయ మహిళా సంగీత విద్వాంసుల జాబితాలో ఎం ఎస్ సుబ్బలక్ష్మి, గంగూబాయి హంగల్, అన్నపూర్ణ దేవి, లతా మంగేష్కర్, ఆశా భోంస్లే, శ్రేయ ఘోషల్, సన్నిధి చౌహాన్ లాంటి వారితో పాటు సంగీత మార్గదర్శకులుగా అనుష్క శంకర్, బాంబే జయశ్రీ లాంటి పలువురు ఉన్నారు.

సంగీతం ప్రజలను ఏకం చేస్తుంది. వివిధ సంస్కృతులను ఒక దగ్గరకు చేర్చుతుంది. ప్రపంచ మానవాళికి ప్రశాంతతను బహుకరిస్తుంది. విశ్వ మానవాళి అవగాహనను పెంచుతుంది. సామరస్యాన్ని పరిచయం చేస్తుంది. సంగీత కళాకారులకు జీవనోపాధిని, ప్రత్యేక గుర్తింపును కలిగిస్తుంది. సంగీత వైవిధ్యాలను పరిచయం చేస్తుంది.

# నాన్నే కదా..



నాన్నే కదా..
పిల్లలకు కూడు, గూడు, గుడ్డ
నాన్న చెమట చుక్కల చమురుతో..
గృహ సంతోషాల దీపం వెలుగులు
ఆయన నిరుపమాన త్యాగంలో..
తనవాళ్ల నవ్వులు దాగి ఉన్నాయి
నాన్న శ్రమించే బలమైన భుజాలను..
ఆసరా చేసుకొని ఎగురుతారు పిల్లలు !
నాన్నే కదా..
అమ్మ నుదుటిపై బొట్టు
అమ్మ జెడలో పూలమాల
అమ్మ చేతి గాజుల గలగల
అమ్మ రంగుల సింగిడి చీరె
అమ్మ ముత్తైదువ అర్హత
అమ్మ కాళ్లకు పసుపు పారాణి !
నాన్నే కదా..
పిల్లల బతుకు క్రీడా మైదానం
బిడ్డల భవిష్యత్తు నవ నిర్మాత
పిల్లల కలల సాకార వాహనం
బిడ్డల వ్యక్తిత్వ వికాస పుస్తకం
పిల్లల జీవితకాల ఊతకర్ర
బిడ్డలకు లోకాన్ని చూపిన నేస్తం !

మధుపాళీ

## గంగాధర మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపాదేవికి ఘన నివాళి



**జనసైన్యం సిటి**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి 2వ వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గంగాధర ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రూపాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గంగాధర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 260 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో జిల్లాపరిషత్ పాఠశాలలో చదివి మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు మొదటి టాపర్ కురిక్యాల గ్రామానికి చెందిన కె.శ్రీజ రూ. 6 వేలు,రెండవ టాపర్ బూరుగుపల్లె గ్రామానికి చెందిన బి.సంజనకు రూ. 4 వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపద్యాయురాలుగా పని చేసిన రూపదేవి అందరికి నాణ్యమైన విద్య అందాలని కోరుకునేదని,ఆమె ఆశయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియోజకవర్గంలో విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తయారు చేయడంలో తన మార్క్ చూపిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ముద్దం నగేష్,మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య,సర్పంచ్ లు వేముల భాస్కర్,రేండ్ల శ్రీనివాస్,బీర్ల ఆనంద్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సర్పంచ్లు బాస వేణి శ్రీనివాస్, లింగాల లింగయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల రాజన్న,రాచమల్ల భాస్కర్, సంపత్,రేండ్ల రాజిరెడ్డి,దూలం వీరేశం, మేర్గ కొండయ్య,గుజ్జుల బాపురెడ్డి, కోలేపాక స్వామి,ఆరె రాజశేఖర్,ప్రవీణ్ రెడ్డి,కదారి కనకయ్య,చిందం ఆంజనేయులు,దానే ఓదెలు,దాతు అంజి, పెంచాల చందు,ముచ్చె శంకరయ్య,కొలపురి లక్ష్మణ్,తాళ్ల శ్రీనివాస్,తాళ్ల సురేష్,ప్రేమ్,శ్రీకాంత్ ,తోట సంధ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం.

## డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి.



**జనసైన్యం సిటి**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతి లేకుండా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు అద్దె భవనాలలో స్కూళ్లను నెలకొల్పి నడిపిస్తున్న అధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నారని ఆయన అన్నారు.,స్కూలు యాజమాన్యాలు విద్యాసంస్థలను నెలకొల్పి వ్యాపార దృక్పథంతో నడిపిస్తున్న యాజమాన్యాలపై నేటి వరకు చర్యలు తీసుకోవడంలో అధికారులు రాష్ట్ర ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు బుక్ స్టాల్ యాజమాన్యాలతో ఒప్పందాలు కుదుర్చుకొని కోట్ల రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర ఆర్థిక దోపిడీ చేస్తున్నారని తెలిసి కూడా అటు బుక్ స్టాల్ యాజమాన్యాలపై స్కూల్ యాజమాన్యాలపై నేటి వరకు చర్యలు తీసుకున్న దాఖలు ఎక్కడా లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నేటి వరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం వల్ల రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిర్వీర్యమై ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు కోట్ల రూపాయల వ్యాపారాలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక దోపిడీలు చేస్తున్నారని ఆయన అన్నారు. నిబంధన ప్రకారం ప్రైవేట్ స్కూళ్లకు క్రీడా మైదానాలు లైబ్రరీ రూమ్లో ఫైర్ అనుమతి టెట్ అర్హత సాధించిన ఉపాధ్యాయులుగా ప్రవేట్ పాఠశాలలో పనిచేయాలని ప్రభుత్వ నిబంధనలను అంటున్నాయి కానీ ఆ నిబంధనకు విరుద్ధంగా స్కూల్ యాజమాన్యాలు వ్యాపార దృక్పథంతో నడిపిస్తున్నారని ఆయన తెలిపారు. నేటి వరకు నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను విద్యాధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం గల కారణాలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఆర్థిక దోపిడిని అరికట్టి నిబంధనకు విరుద్ధంగా నడిపిస్తున్న పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన అన్నారు.

## ట్రోలింగ్ విషసంస్కృతికి ఎదురొడ్డి నిలుస్తున్న గొంతులు



డాక్టర్

కోలాహలం రామ్ కిషోర్.

ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు సహజం. కానీ విభిన్న అభిప్రాయాలను ఎదుర్కొనే శక్తి లేకపోయినప్పుడు కొందరు వ్యక్తులు, కొన్ని వ్యవస్థీకృత గుంపులు అసభ్యతను ఆయుధంగా ఎంచుకుంటాయి. నేడు సోషల్ మీడియా వేదికలపై జరుగుతున్న ట్రోలింగ్ సంస్కృతి అదే ప్రమాదకర స్థాయికి చేరుకుంది. వాదనలకు బదులుగా బూతులు, ఆధారాలకు బదులుగా అపవాదులు, చర్చలకు బదులుగా బెదిరింపులు, ప్రజాస్వామ్య సంభాషణకు బదులుగా వ్యక్తిత్వ హననం చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా మహిళా జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, మానవ హక్కుల ఉద్యమకారులు, విశ్వవిద్యాలయ పరిశోధకులు ఈ దాడులకు ప్రధాన లక్ష్యాలుగా మారుతున్నారు.

ఈ నేపథ్యంలో జూన్ 19, 2026న హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశం ఒక ముఖ్యమైన సామాజిక, ప్రజాస్వామ్య స్పందనగా నిలిచింది. ఈ సమావేశంలో ప్రముఖ జర్నలిస్టులు, మాజీ సంపాదకులు, సామాజిక విశ్లేషకులు, మహిళా జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని అసభ్య ట్రోలింగ్ సంస్కృతిని తీవ్రంగా ఖండించారు. ప్రముఖ మాజీ సంపాదకుడు రామచంద్రమూర్తి, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, విశ్లేషకుడు ఎన్. వేణుగోపాల్, ప్రొఫెసర్ నాగేశ్వర్, అల్లం నారాయణ, టెలివిజన్ జర్నలిస్టు రఘు, మహిళా జర్నలిస్టులు వనజ, తులసీ చందు, సామాజిక కార్యకర్తలు సంధ్య, కృష్ణకుమారి తదితరులు ఒకే వేదికపై నిలబడి ఈ విషసంస్కృతికి వ్యతిరేకంగా ఐక్య సంఘీభావాన్ని ప్రకటించడం విశేషం.

ఈ సమావేశం కేవలం ఒక నిరసన కార్యక్రమం మాత్రమే కాదు. ఇది సమాజానికి ఒక హెచ్చరిక. జర్నలిస్టులను, మహిళలను, సామాజిక ఉద్యమకారులను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న ఆన్‌లైన్ దాడులు వ్యక్తులపై మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య విలువలపైనే జరుగుతున్న దాడులని వారు స్పష్టం చేశారు. భిన్నాభిప్రాయాలను ఎదుర్కొనే బదులుగా అసభ్య పదజాలంతో దూషించడం, మార్ఫింగ్ చిత్రాలు సృష్టించడం, లైంగిక వ్యాఖ్యలతో అవమానించడం, కుటుంబ సభ్యులను కూడా లాగి వేధించడం ప్రజాస్వామ్య సమాజ లక్షణం కాదని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పలువురు మహిళా జర్నలిస్టులు, మహిళా కార్యకర్తలు చేసిన ప్రకటనలు ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "మమ్మల్ని బూతులతో భయపెట్టలేరు. మార్ఫింగ్ ఫోటోలతో మౌనం చేయలేరు. బెదిరింపులతో వెనక్కి తగ్గించలేరు. మేము ప్రజా సమస్యలపై మాట్లాడుతూనే ఉంటాం" అనే వారి సందేశం కేవలం వ్యక్తిగత ధైర్య ప్రకటన కాదు. అది దేశవ్యాప్తంగా ట్రోలింగ్‌కు గురవుతున్న వేలాది మహిళలకు ఒక మానసిక బలం.

చరిత్ర చెబుతున్నది ఒకటే. సమాజంలో మార్పు కోసం మాట్లాడిన ప్రతి గొంతు మొదట అవమానించబడింది. తర్వాత బెదిరించబడింది. చివరికి అదే గొంతు




సమాజానికి మార్గదర్శకమైంది. మహిళా హక్కుల కోసం పోరాడిన వారిని ఎగతాళి చేశారు. కుల వివక్షను ప్రశ్నించిన వారిని దూషించారు. అవినీతిని బయటపెట్టిన జర్నలిస్టులను బెదిరించారు. కానీ చరిత్రలో నిలిచింది ట్రోలింగ్ కాదు, నిజం కోసం నిలబడిన వారే.

ఇక్కడ మరో ప్రశ్న తలెత్తుతోంది. పోలీసులకు పదేపదే ఫిర్యాదులు చేస్తున్నామని, ఉన్నతాధికారులను కలుస్తున్నామని, మహిళా కమిషన్‌కు, షీ టీమ్స్‌కు, సైబర్ క్రైమ్ విభాగాలకు నివేదిస్తున్నామని బాధితులు చెబుతున్నారు. అయినప్పటికీ పరిస్థితి ఎందుకు మారడం లేదు? అసభ్య ట్రోలింగ్ వెనుక రాజకీయ, ఆర్థికంగా బలమైన వ్యక్తుల అండదండలు ఉన్నాయా? అందుకే చట్ట అమలు సంస్థలు వెనుకంజ వేస్తున్నాయా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై, పోలీసు వ్యవస్థపై ఉంది.

అదే సమయంలో ఒక రాజకీయ నాయకుడు లేదా సినీ ప్రముఖుడిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్య వచ్చినప్పుడు వేగంగా స్పందించే యంత్రాంగం, మహిళా జర్నలిస్టులపై నెలల తరబడి సాగుతున్న అసభ్య దాడుల విషయంలో ఎందుకు అదే చురుకుదనం చూపించడం లేదనే ప్రశ్నకు సమాధానం అవసరం. చట్టం అందరికీ సమానమైతే, రక్షణ కూడా అందరికీ సమానంగా ఉండాలి.

ఈ సమావేశంలో వ్యక్తమైన మరో ముఖ్యమైన అంశం ఐక్యత. ట్రోలింగ్ లక్ష్యంగా మారిన వ్యక్తులను ఒంటరివారిగా విడిచిపెట్టకూడదనే సంకల్పం. జర్నలిస్టు సంఘాలు, మహిళా సంఘాలు, ప్రజాస్వామ్య హక్కుల సంస్థలు, పౌర సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని పలువురు వక్తలు ప్రస్తావించారు. వ్యక్తిగతంగా ఎదుర్కోలేని దాడులను సామూహికంగా ఎదుర్కోవచ్చని వారు పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా స్పష్టమైన సూచనలు అవసరం. మహిళలపై ఆన్‌లైన్ హింస కేసులకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి. సమన్వయంతో పనిచేసే ట్రోల్ నెట్‌వర్క్‌లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియా వేదికలతో సమన్వయం పెంచి నకిలీ ఖాతాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలి. పోలీసులకు సాంకేతిక వనరులు, శిక్షణ పెంచాలి. ముఖ్యంగా బాధితురాలే న్యాయం కోసం నిరంతరం పోరాడాల్సిన పరిస్థితిని మార్చాలి.

సోషల్ మీడియా సంస్థలకు కూడా ఇది ఒక హెచ్చరిక. అభివ్యక్తి స్వేచ్ఛ పేరుతో మహిళలపై హింసను, అసభ్యతను, బెదిరింపులను అనుమతించలేరు. ప్రజాస్వామ్య చర్చకు వేదికలుగా ఉండాలంటే బాధ్యతాయుత విధానాలు అమలు చేయాలి.

ఈ వ్యాసం ముగింపులో మహిళా జర్నలిస్టులకు, సామాజిక కార్యకర్తలకు ఒక సంఘీభావ సందేశం చెప్పాల్సిన అవసరం ఉంది. మీరు చేస్తున్న పని ప్రజాస్వామ్యానికి అవసరం. మీరు అడుగుతున్న ప్రశ్నలు సమాజానికి అవసరం. మీరు వెలుగులోకి తెస్తున్న సమస్యలు ప్రజల జీవితాలకు సంబంధించినవి. అందుకే మిమ్మల్ని మౌనం చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారు. కానీ చరిత్రలో ఎప్పుడూ భయపెట్టేవారు గెలవలేదు. సత్యం కోసం, న్యాయం కోసం, సమానత్వం కోసం నిలబడినవారే గెలిచారు.

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ సమావేశం ఇచ్చిన సందేశం కూడా అదే. "మేము భయపడము. మేము వెనక్కి తగ్గము. అసభ్య ట్రోలింగ్ సంస్కృతికి లొంగిపోము. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, స్వేచ్ఛా భావప్రకటన హక్కును రక్షించేందుకు, మహిళల గౌరవం కోసం, జర్నలిజం స్వాతంత్ర్యం కోసం మా పోరాటం కొనసాగుతుంది" అనే ఆ సందేశం నేడు తెలుగు రాష్ట్రాలకు మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలవాలి.

ఎందుకంటే బూతులు చరిత్రను రాయలేవు. బెదిరింపులు సత్యాన్ని ఓడించలేవు. అసభ్యత ఆలోచనలను బంధించలేదు. చివరికి గెలిచేది నిజమే, నిలిచేది ప్రజాస్వామ్యమే.

# నాన్న మనసు వెన్న



ఓర్పుకు మారు పేరు
నీతికి నిదర్శనం నాన్న
భవిష్యత్ మార్గదర్శకులు
మన ప్రగతికి సోపానం
నాన్నంటే ప్రేమకు ప్రతిరూపం
తన కష్టాలను దాచుకొని
మన సంతోషాలను వెతుక్కుంటాడు
తన చెమట చుక్కలతో
మన కలలకు రంగులు అద్ది
మనబాగోగుల కోసం భవిత కోసం
ఆరాట పడుతాడు
నాన్న ప్రేమకు హద్దుల్లేవు
నాన్న త్యాగాలకు లెక్కల్లేవు
తప్పటడుగులు సరిదిద్ది బిడ్డల భవిష్యత్తు
కోసం తపన పడే నిస్వార్థపు మనిషి
నాన్న...
బయటకు కఠినంగా కనిపించిన మనసులో బోలేడంత
ప్రేమను దాచుకుంటాడు నాన్న...
తప్పు చేస్తే కోపంలో మండే సూర్యుడిలా...
తగ్గాక చేరదీసి చల్లభరిసే చంద్రుడిలా.....
సూర్య చంద్రుల
రూపమనిపిస్తాడు...
లక్ష్యం వైపు దూసుకెళ్లే బాణం
మనమైన నాన్న లాంటి విల్లె లేకపోతె దాని ఫలితం
సున్నా..రేపటి భవిష్యత్ కు నిలువుటద్దం నాన్న...
నాన్న నీకు శతకోటి వందనాలు..



రచన:-భారతి

## గర్భిణీ చితాభస్మంలో బయటపడ్డ కత్తెర

**జనసైన్యం సిటి**



వైద్యుల నిర్లక్ష్యానికి తల్లి, బిడ్డ మృతిచెందిన ఘటనలో వెలుగులోకి కీలక అంశాలు .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం శంభూనిగూడెం గ్రామంలో వనజ(20) అనే గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో గుండాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు .ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో సాధారణ కాన్పు చేసిన నర్సు.నర్సు అవగాహన రాహిత్యం వల్ల శిశువు అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్ర రక్తస్రావంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన తల్లి.అయితే తల్లీబిడ్డలకు కర్మకాండ నిర్వహించాక, తల్లి చితాభస్మం సేకరిస్తుండగా అందులో శస్త్ర చికిత్సకు వాడే కత్తెర బయటపడడంతో బోరున విలపించిన కుటుంబ సభ్యులు .వైద్యుల నిర్లక్ష్యం వల్లే తల్లి, బిడ్డ ప్రాణాలు కోల్పోయారనేందుకు ఇదే నిదర్శనం అంటూ కుటుంబ సభ్యుల ఆగ్రహం.మరోవైపు ఆసుపత్రిలో సాధారణ ప్రసవమే జరిగిందని,వచ్చిందో తమకు తెలియదని చెప్తున్న వైద్యాధికారులు..

## రూపాదేవి 2వ వర్ధంతి సందర్భంగా మజ్జిగ ప్యాకెట్లు అరటి పండ్లు పంపిణీ

**చొప్పదండి జన సైన్యం**

చొప్పదండి శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మేడిపల్లి సత్యం సతీమణి కీ. శే. శ్రీ మేడిపల్లి రూపాదేవి గారి రెండవ వర్ధంతి సందర్భంగా కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ మరియు చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చొప్పదండి మండలంలోని మల్లన్నపల్లె గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు మరియు అరటి పండ్లు తొమ్మిదో వార్డ్ సభ్యులు గొల్లే సంపత్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జాడి రాజు,తాళ్లపల్లి మహేష్,బండారి విగ్నేష్, బండారి తరుణ్, జాడి బాపయ్య గారు మరియు తదితరులు పాల్గొన్నారు.



## మానేరు విద్యాసంస్థల్లో ఘనంగా ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవం



**జనసైన్యం సిటి**

కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్రమశిక్షణతో కూడిన యోగాసనాలు వేస్తూ అందరినీ అలరించారు. ఈ కార్యక్రమానికి మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ప్రముఖ యోగా ట్రైనర్ లహరిక ఆధ్వర్యంలో విద్యార్థులు పలు రకాల యోగాసనాలను ప్రదర్శించారు. లహరిక చిన్నారులకు యోగాసనాలతో పాటు మానసిక ప్రశాంతతను ఇచ్చే ధ్యానం, శ్వాస ప్రక్రియను మెరుగుపరిచే ప్రాణాయామం వంటి వివిధ పద్ధతులను చేయిస్తూ వాటి విశిష్ఠతను వివరించారు. ఈ సందర్భంగా మానేరు విద్యాసంస్థల అధినేత కడారి సునీతా అనంతారెడ్డి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యంత అమూల్యమైన సంపద యోగా అని కొనియాడారు. విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాదు, శారీరక, మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం అని అన్నారు. చిన్నతనం నుంచే యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవడం వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుందన్నారు. పిల్లల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగి చదువులో రాణిస్తారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ లహరికా పలు యోగాసనాలు చేసి ఆకట్టుకున్నారు. అనంతరం ఆమెను పాఠశాల యాజమాన్యం యోగా దినోత్సవాన్ని పురస్కరించుతొని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్‌లు, ఇంచార్జిలు, కో--ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాబోయే వర్షాకాలం సీజన్ లో వచ్చే విపత్తులు ఎదుర్కునేందుకు హైడ్రా సిబ్బందికి శిక్షణ



**జనసైన్యం సిటి**

వర్షాకాల సన్నద్ధతపై జిలవీహార్ లో హైడ్రా మాన్సూన్ బృందాల సమావేశం..ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ .సమావేశంలో పాల్గొన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ , అడిషనల్ డైరెక్టర్ పాపయ్య, ఇతర హైడ్రా అధికారులు ,సిబ్బంది ..

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

రాబోయే వర్షాకాలం సీజన్ లో వచ్చే విపత్తులు ఎదుర్కునేందుకు హైడ్రా సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎక్కడ ప్రకృతి విపత్తు జరిగిన అక్కడ హైడ్రా ముందుంటుంది ప్రజల ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతుంది .హైడ్రా కి అధునాతన యంత్రాలు , వాటర్ తొలగించే పెద్ద మోటార్లు, యంత్రాలు వచ్చాయి .హైదరాబాద్ నగరంలో వర్షాకాలాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రా ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ముందస్తు ఏర్పాట్లు చేపట్టింది. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు నగరంలో సాధారణ జీవనం అంతరాయం లేకుండా కొనసాగేందుకు అన్ని శాఖలతో సమన్వయంగా చర్యలు తీసుకుంటుంది..హైడ్రా ఏర్పాటు తర్వాత విపత్తు నిర్వహణ, పట్టణ వరదల నివారణ, చెరువులు, నాలాలు మరియు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడింది. నగర వ్యాప్తంగా గుర్తించిన 913 నీటి నిల్వ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు 51 డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (DRF) బృందాలు, 300 మాన్సూన్ రెస్పాన్స్ టీమ్‌లు, 889 స్టాటిక్ టీమ్‌లు సిద్ధంగా ఉన్నాయి. అదనంగా చెట్లు కూలిన ఘటనలకు వేగంగా స్పందించేందుకు 20 బైక్ క్విక్ రెస్పాన్స్ యూనిట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది..



నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో నీరు వేగంగా తొలగించేందుకు 371 డీ-వాటరింగ్ పంపులను వ్యూహాత్మక ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగింది .అలాగే 60 ఫ్లైఓవర్లు, 38 అండర్‌పాస్‌లు, 705 చెరువులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది. అమీర్‌పేట్, మైత్రీవనం, మధురానగర్, ప్యారడైజ్-పట్నీ-రసూల్‌పురా నాలా మార్గాల్లో చేపట్టిన పూడిక తొలగింపు, ఆక్రమణల నివారణ, డ్రైనేజీ పునరుద్ధరణ పనుల వల్ల వర్షపు నీటి ప్రవాహం మెరుగుపడి, వరద ముప్పు గణనీయంగా తగ్గింది.ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం, హైడ్రా, జిహెచ్‌ఎంసీ, ట్రాఫిక్, అగ్నిమాపక, వాతావరణ శాఖలతో కలిసి 24 గంటల పాటు అప్రమత్తంగా పనిచేస్తోంది.

సమిష్టి కృషితో ఈ వర్షాకాలాన్ని సురక్షితంగా, సమర్థవంతంగా ఎదుర్కొందాం.ప్రభుత్వ స్థలాలు , చెరువులను రక్షించడం లో హైడ్రా కీలక పాత్ర పోషిస్తుంది .వర్షంపడినపు వర్షం నిల్వ ఉన్న ప్రాంతాల్లో సమస్య రాకుండా ఉండాలంటే వాటర్ హార్వెస్టింగ్ పాయింట్స్ ఏర్పాటు చేసుకోవాలి .మ్యాన్ హోల్స్ పొంగిపొర్లుతున్న నాలాలకు శాశ్వత పరిష్కారం చూపెట్టండి .వర్షాలు పడినప్పుడు ఇబ్బందులు , భూములను కాపాడడం , చెరువులు కాపాడడం లో మేమున్నామంటూ హైడ్రా ముందుంది.హైడ్రా ను ప్రశంసిస్తున్న ....మీ అందరికీ శుభాకాంక్షలు ..మరింత కష్టపడి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి..మీరు చేసిన డిసిలిటేషన్ , నాలాల రిపేర్లు మీరు చేసిన శ్రమ గత సంవత్సరం వర్షాల్లో జూబ్లీహిల్స్ స్వయంగా పరిశీలించా .హైదరాబాద్ క్యూర్‌ఏరియా లో ఒక్కో డివిజన్ ఒక్కో టీమ్ లాగా ముందుకు పోతుంది .ఈ డిజాస్టర్ మెనేజ్మెంట్ లో నేను భాగస్వామ్యం గా ఉన్నాను , నేను కాపాడగలిగామని విధంగా ఉండాలి.

జిహెచ్ఎంసి , హైడ్రా సమన్వయం చేసుకొవడానికి జోనల్ కమిషనర్లు, హైడ్రా అధికారులు కలిసి పనిచేయాలి .

గత సంవత్సరం వాటర్ లాగింగ్ పాయింట్స్ లో నగరంలో ముఖ్యమైన వాటిలో ఇంజెక్షన్ పాయింట్స్ ఏర్పాటు చేశాం

నగరంలో ప్రాణాలు,ఆస్తులు కాపాడే బాధ్యత హైడ్రాది.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు




**జనసైన్యం సిటి**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. యోగా శిక్షకురాలు, శిశుమందిర్ పూర్వ విద్యార్థిని దండె ప్రియాంక విద్యార్థులు, ఆచార్యులతో కలిసి సూర్యనమస్కారాలు, వివిధ ఆసనాలు, ప్రాణాయామం చేయించారు.ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి కోల అన్నారెడ్డి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ గార్లు మాట్లాడుతూ యోగా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందిస్తుందని తెలిపారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని సూచించారు.మాతాజీలు, ఆచార్యులు విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించి, ప్రతిరోజూ యోగా సాధన చేయాలని ప్రోత్సహించారు. విద్యార్థులు ఉత్సాహంగా యోగా ప్రదర్శనలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు.యోగా ద్వారా ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని పెంపొందించడమే ఈ దినోత్సవం లక్ష్యమని, పాఠశాలలో ప్రతిరోజూ విద్యార్థులతో యోగా, ధ్యాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలిపారు.



## స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం చేసిన సింహాచలం లక్ష్మణ్




వెలిచాల గ్రామం నందు ఉన్న స్పందన అనాధ వృద్ధుల ఆశ్రమంలో ఉంటున్న అనాధ అభాగ్యాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సింహాచలం లక్ష్మణ్ రోజు ఆశ్రమాన్ని సందర్శించి అక్కడ ఉంటున్న అనాధలను అభాగ్యులను పలకరించి స్వయంగా తన చేతులతో అందరికీ భోజనాలు వడ్డించడం జరిగింది ఇలాంటి కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు ప్రతి ఒక్కరు ఇలాంటి అనాధలకు అభాగ్యులకు అండగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎండి నజీముద్దీన్ జూనియర్ అకౌంట్ ఆఫీసర్ ఏవో సర్కిల్ ఆఫీస్ కరీంనగర్ లైన్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ మరియు ఆశ్రమ నిర్వాకులు మంచిగట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రియుడితో ఏకాంతానికి అడ్డొస్తున్నాడని రెండేళ్ల కుమారుడిని చంపిన కన్నతల్లి



**జనసైన్యం సిటి**
సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన స్వామి క్యాబ్ డ్రైవర్. భార్య జ్యోతి, రెండేళ్ల కుమారుడు హరికృష్ణతో కలిసి కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్నాడు.ఈ క్రమంలో జ్యోతి నవీన్ అనే వ్యక్తితో అక్రర సంబంధం పెట్టుకుంది. భర్త లేని సమయంలో ప్రియుడిని ఇంటికి పిలుచుకునేది. ఇలా వాళ్లిద్దరూ ఏకాంతంగా ఉన్న సమయంలో బాబు తరచూ ఏడుస్తుండటంతో నవీన్ చిరాకు పడ్డాడు. ఈ క్రమంలోనే నీ కొడుకు నాకు నచ్చలేదు.. వాడిని చంపేద్దామని జ్యోతితో చెప్పాడు. అందుకు జ్యోతి కూడా ఓకే చెప్పింది.దీంతో ప్రియుడు నవీన్‌తో కలిసి చిన్నారిని నేలకేసి కొట్టి చంపి, ఫిట్స్ వచ్చి చనిపోయాడని నమ్మించింది. తండ్రికి అనుమానం రావడంతో 20 రోజుల తర్వాత అసలు నిజం బయటపడింది. నిందితురాలు జ్యోతి అరెస్ట్ కాగా, నవీన్ పరారీలో ఉన్నాడు.

## పారమిత వరల్డ్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు




స్థానిక అలుగునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఫాదర్స్ డే మరియు వరల్డ్ మ్యూజిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు "వసుధైవ కుటుంబకం" అనే నినాదంతో వృక్షాసనం, తాడాసనం, వజ్రాసనం, ధనురాసనం తదితర యోగాసనాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అలాగే విద్యార్థులందరూ కలిసి "యోగా" అనే పద ఆకృతిని రూపొందించి యోగా యొక్క విశిష్టతను చాటిచెప్పారు.
అనంతరం ఫాదర్స్ డే సందర్భంగా తండ్రుల ప్రేమ, త్యాగం, మార్గదర్శకత్వం గురించి విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని, వారి ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలని అలాగే వరల్డ్ మ్యూజిక్ డే సందర్భంగా సంగీతం మనసుకు ప్రశాంతతను, జీవితానికి ఆనందాన్ని అందించే విశ్వభాష అని తెలియజేస్తూ విద్యార్థులు సంగీత కార్యక్రమాలతో అందరినీ అలరించారు.
ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా దివ్యౌషధమని, యోగా ద్వారా ఒత్తిడి, ఆందోళన తగ్గి ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. అలాగే తండ్రుల విలువను గుర్తుంచుకోవాలని, సంగీతం వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఫాదర్స్ డే మరియు వరల్డ్ మ్యూజిక్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వి.యు.ఎం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, పి.ఈ.టీలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గుండ్ల సింగారంలో పేదల గుడిసెలు కూల్చివేత




హనుమకొండ : హనుమకొండ గుండ్ల సింగారంలో శనివారం ఉదయం పోలీసులు, అధికారులు వందలాది మంది నివాసం పేదల గుడిసెలను కూల్చి వేశారు. దీంతో గుండ్ల సింగారంలో రోజంతా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం ఉదయం 5 గంటలకు హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది సుమారు 200 మంది పోలీసుల బందోబస్తుతో హనుమకొండ గుండ్ల సింగారంలోని గుడిసెల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. దీంతో సిపిఐ నాయకులు, గుడిసె వాసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా తమకు కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని అడ్డుకుంటే లీగల్ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించారని గుడిసె వాసులు వాపోయారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన పోలీసులు,రెవెన్యూ సిబ్బంది ఐదు జేసీబీలతో సుమారు 350 గుడిసెలను నేలమట్టం చేశారు.ఈ సందర్భంగా అడ్డుకోబోయిన సిపిఐ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాగా గత ఐదు సంవత్సరాలుగా ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకొని ఆధార్ కార్డు, రేషన్ కార్డు కలిగి జీవిస్తున్నామని తమను ఇప్పటికిప్పుడు బయటికి పొమ్మంటే ఎక్కడికి పోవాలని గుడిసె వాసులు కన్నీటి పర్యంతమయ్యారు. ఉదయం 5 గంటలకు ఇండ్ల కూల్చివేతను అడ్డుకున్న సిపిఐ నాయకులను, కార్యకర్తలను నిర్బంధించి అరెస్ట్ చేసి కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయినవారిలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, నాయకులు పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, మాలోత్ మంగ, బాలాజీ రంజిత్ లతో పాటు 40 మంది ఉన్నారు.



### మమ్మల్ని చంపినా ఇక్కడి నుంచి కదిలేదు లేదు: రమా

'ఐదేళ్లుగా గుడిసెలు వేసుకొని ఉంటున్నాం. పిల్లలు ఇక్కడి నుంచే బడికి వెళ్తున్నారు. నిన్న అధికారులు ఇక్కడికి వచ్చినప్పటికీ ఎలాంటి ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదు. ఈరోజు ఉ.4 గం.కే ఇక్కడికి వచ్చారు. పిల్లలు ఉన్నారని చెప్పినా వినిపించుకోలేదు. మహిళలం అని చూడకుండా నెట్టేశారు. ఇంట్లో ఉండగానే రేకులు కూలగొట్టారు. మమ్మల్ని ఇక్కడే చంపండి.. కదిలేదు లేదు' అని గుండ్ల సింగారానికి చెందిన రమ ఆవేదన వ్యక్తం చేశారు.

### గుడిసెలు కూల్చినా మండుటెండలోనే గుడిసె వాసులు

గుండ్ల సింగారం లిక్కర్ ప్లాంట్ సమీపంలో గుడిసెలు తొలగించిన ప్రాంతంలో పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. నివాసాలు కోల్పోయిన కుటుంబాలు ఎండలోనే తాత్కాలికంగా ఉంటూ అక్కడే వంటలు చేసుకుంటున్నాయి. చిన్నారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమకు ప్రత్యామ్నాయ నివాసం కల్పించాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తమ గుడిసెలను కూల్చి వేసినా తాము ఆ భూమి వదలబోమని స్పష్టం చేశారు.




## స్వర్ణకారుల కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలి



**జనసైన్యం సిటి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఈ రోజు మండల రెవెన్యూ శాఖ అధికారి తహసిల్దార్ రాచకట్ల సురేష్ కుమార్ గారికి ఇల్లంతకుంట మండల సర్ణకార సంఘం మండల అధ్యక్షుడు వెగ్గళ్లం రాధకిషన్, విశ్వబ్రహ్మణ సంఘం మండల అధ్యక్షుడు చిలుముల శ్రీనివాస్,ఆధ్వర్యంలో స్వర్ణ కార సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన తరువాత మా బతుకులు బాగుపడుతాయని అనుకున్నాము కానీ నానాటికి మా బ్రతుకు దిగజారిపోతున్నాయని కార్పొరేట్ వారు పెద్దయెత్తున పెట్టు బడులు పెడుతూ జ్యువెలరీ షాపులు పెడుతూ మోసపూరిత ఆర్భాటాలు ప్రకటనలు దెబ్బతీస్తున్నారు .అని దయచేసి.మా వినతులు మన్నించి స్వర్ణ కారులను ఆడుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని మండల స్వర్ణ కారుల అధ్యక్షులు మాట్లాడుతూ అన్నారు...

మా వినతులు

ఒకటి స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నిర్మించాలి...రెండవది జి.ఓ 272ను రద్దు చేసి పటిష్టంగా అమలు పరిచి దొంగ బంగారం రికవరీల నుండి కాపాడాలని... మూడవది ప్రభుత్వం 50సంవత్సరల దాటిన స్వర్ణ కారుల వారికి గీత నేత కార్మికులకు ఇస్తున్న విధంగా మాకు కూడా 5.000వేల రూపాయలు పింఛన్ ఇచ్చే విధంగా ప్రభుత్వం మంజూరు చెయ్యాలని కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో స్వర్ణ కారుల సభ్యులు.. మారుపక అనిల్ కుమార్.అనుపురం చిరంజీవి, చిలుముల రమేష్, కట్ట రవీంద్ర చారీ,వెగ్గళ్లం శ్రీను, వెగ్గళ్ల విజయ్, పరిపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు వేల కోట్ల అవినీతి పై సాక్ష్యాలతో సీబిఐ, ఈడికి ఫిర్యాదు చేస్తా

## కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్ .

**జనసైన్యం సిటి**

హుజురాబాద్ పట్టణంలో తిప్పారపు సంపత్ తన నివాసంలో విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ కాంగ్రెస్ నేత మాట్లాడుతూ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు పాపాల పుట్ట ఒక్కొక్కటిగా బయటకు తీస్తానని తన అవినీతి గురించి మాట్లాడితే కేసులు పెడుతున్నారని ఆ కేసులకు భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు వేల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డాడని ఆర్థిక శాఖ మంత్రిగా కాళేశ్వరం ప్రాజెక్ట్ లో వేలకోట్ల రూపాయలు అవినీతి జరిగిందని దానిలో మాజీ మంత్రి హరీష్ రావు వాటా కూడా ఉందని కాగ్ నివేదికతో పాటు జడ్జిస్ పిసి గోష్ కమిషన్ ఒక నివేదిక ఇచ్చింది, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వందల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డాడని దేశంలో అత్యున్నతమైన సంస్థ అయిన కాగ్ నివేదికలో మాజీ మంత్రి హరీష్ రావు అవినీతి కి పాల్పడ్డాడని కాగ్ నివేదిక స్పష్టంగా చేసింది. నీతి మాటల మాజీ మంత్రి హరీష్ రావు వేల కోట్ల రూపాయల అవినీతి ఎలా చేసిండో తన అవినీతి సాక్ష్యాదారలతో సహా అతి త్వరలో సిబిఐ,ఈడికి ఫిర్యాదు చేస్తా,హరీష్ రావు ఆరోగ్య మంత్రిగా 407 కోట్ల రూపాయలు ఎటు వాళ్ళయో వాటికీ ఎలాంటి ఆధారాలు గాని, రికార్డులు గాని,బిల్లులు గాని, ఏవి కూడా లేకపోవడం కాగ్ అధికారులకు చాలా ఆశ్చర్యని నింపింది హరీష్ రావు అవినీతి చేశాడని కాగ్ తన నివేదికలో తెలిపింది ఈ త్రిబుల్ షూటర్ హరీష్ రావు తన అసమర్ధత వాళ్ళ వైద్య శాఖలో 56 శాతం వైద్య ఉద్యోగ పోస్టులు భర్తీ చేయలేదు అని తెలిపింది, వైద్యమంత్రిగా ఈ త్రిబుల్ షూటర్ హరీష్ రావు తన హయాంలో వైద్యం పై దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలతో తెలంగాణ రాష్ట్రం పోలిస్తే వైద్యరంగం పై చేసిన వ్యయం 11:75 శాతం తక్కువగా ఉందని కాగ్ నివేదికలో పేర్కొంది ఇలాంటి అసమర్ధుడు త్రిబుల్ షూటర్ ఎలా అవుతాడని సూటిగా మాజీ మంత్రి హరీష్ రావును ప్రశ్నిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా హరీష్ రావు పనిచేస్తున్నప్పుడు కోట్ల




రూపాయలకు హరీష్ రావు కక్కుర్తి పడి వేలకోట్ల రూపాయల భూమి 17 ఎకరాలు ఫార్మాసిటీ పేరుతో ఉచితంగా ఫార్మా కంపెనీలకు ఇవ్వడం వెనుక ఫార్మా కంపెనీ యజమానిలు కోట్ల రూపాయలు హరీష్ రావుకు ఇవ్వడం జరిగింది ఆ ఫార్మా కంపెనీల నుండి ఆ భూమి ఇప్పుడే ప్రభుత్వం స్మార్ట్ సిటీ కోసం వెనుకకు తీసుకోవడంతో మళ్లీ ఆ ఫార్మా కంపెనీ యజమానులు తన డబ్బులు తనకు ఇవ్వాలని మాజీ వైద్యమంత్రి హరీష్ రావు పై ఒత్తిడి పెంచడంతో మేము అధికారంలోకి వస్తే స్మార్ట్ సిటీని కూలుస్తాం అని మాజీ మంత్రి హరీష్ రావు మాయ మాటలతో ఫార్మా కంపెనీ యజమానులను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు మాజీ మంత్రి హరీష్ రావుకు తనకు ధైర్యం ఉంటే తాను ఎలాంటి అవినీతికి పాల్పడకుంటే ప్రజల మధ్య బహిరంగ చర్చకు రావాలని సాక్ష్యాలతో నిరూపిస్తానని కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్ పిలుపునిస్తున్న.



విజయ పర్శరాములు కు పెళ్లిరోజు శుభాకాంక్షలు



నాగ సముద్రాల సంతోష్ జన్మదిన శుభాకాంక్షలు



అంతగిరి వినయ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు

# శారీరక మానసిక ఆరోగ్యానికి  దివ్య ఔషధం యోగ



నేదునూరి కనకయ్య

హైటెక్ యుగంలో ఉరుకుల పరుగుల జీవితంలో నిరంతరం కాలంతో పోటీ పడుతున్న మానవుని జీవితంలో శరీరము మనసు తీవ్ర ఒత్తిడికి గురౌతుంది . ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించే దివ్యౌషధం యోగ . యోగాను ప్రపంచ దేశాలకు భారతదేశం పరిచయం చేసింది .క్రీస్తు పూర్వం పతంజలి మహర్షి యోగ ను అభివృద్ధి చేసి ప్రపంచానికి అందించాడు. భారతదేశం నుంచి ఉద్భవించిన జైన' బౌద్ధ ' హిందూ మతంలో యోగాకు ఒక ప్రత్యేక స్థానం కల్పించారు.20వ శతాబ్దం అనంతరం ఆరోగ్యపరిరక్షణలో యోగ ప్రముఖ పాత్ర పోషిస్తుంది.యోగ అభ్యసించే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ప్రపంచానికి భారత్ అందించిన అద్భుతాలలో యోగా ఒకటి. మనిషి శారీరక 'మానసిక ప్రశాంతతకు ఆరోగ్యానికి యోగ ఎంతగానో దోహదపడుతుంది.నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్నిదేశాలు యోగాను పాటిస్తున్నాయి. ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన ఘనత భారతదేశానికి ఉంది కావున భారతదేశం ప్రపంచానికి గురువుగా గుర్తింపు పొందడం గమనార్హం.

యోగ మన ప్రాచీన సంస్కృతి వారసత్వం యోగ అన్న పదం సంస్కృతంలోని యజ అనే పదము నుండి పుట్టింది. యజ అనగా దేనినైనా ఏకం చేయగలమని అర్థం. ఆసనం అంటే భంగిమ ఈరెంటిని యోగాసనాలు అంటారు. మనసు శరీరాన్ని ఏకం చేసి ఆద్యాత్మిక తాదాత్మ్యం అందించేది.శరీరం మనసు ఆత్మలో చేయడం మరియు జ్ఞానోదయమైన అవగాహన సాధించడం.

యోగ చరిత్ర యోగ వేదకాలం నుండే యోగ వుందని పురాణాలు చెబుతున్నాయి.

యోగకు 2000యేళ్ల చరిత్ర వుంది. మన దేశ సాంస్కృతిక ప్రాచీన వారసత్వ సంపదగా గుర్తింపు పొందింది.కానీ ఆనాటి రోజుల్లో యోగ కొన్నివర్గాలకేపరిమితమైంది .ఋషులు ఆశ్రమాలలో వున్న శిష్యులకు మాత్రమే యోగ అభ్యసనఅధ్యయనప్రక్రియను పరిమితం చేశారు.

నరేంద్ర మోడీ యోగ ప్రాధాన్యత నరేంద్రమోడి గారు భారత ప్రధాన మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత యోగాకు పెద్దపీట వేశారు.

ప్రపంచ మానవాళి "అనారోగ్యం నుండి ఆరోగ్యం వైపు వెళ్లేందుకు యోగాయే ఉత్తమ మార్గమని" పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు 2014 సెప్టెంబర్ 27 న ఐక్య రాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో యోగ ప్రాధాన్యం గురించి ప్రసంగించి ప్రపంచ దేశాలను యోగ ప్రాధాన్యతను గుర్తించే విధంగా చేసిన ప్రతిపాదనను డిసెంబర్ 11 2014 న ఐక్య రాజ్యసమితిఆమోదించింది.ప్రధాన మంత్రి చొరవతో ప్రతి యేటా జూన్ 21 న అంతర్జాతీయయోగదినోత్సవం నిర్వహించాలని యు'ఎన్ '( UNO) నిర్ణయించింది.

అంతర్జాతీయ యోగా దినోత్సవ తీర్మానాన్ని 193 దేశాలు సమర్థించాయి .నాటి నుండి ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయయోగాదినోత్సవం జరుపుకుంటారు.

2026 యోగ దినోత్సవం థీమ్

వసుధైక కుటుంభం కోసం యోగ అనే ఇతివృత్తంతో " ఇది ఒకే భూమి ఒకే కుటుంభం మరియు ఒక భవిష్యత్తు కోసం యోగానికి మానవత్వాన్ని జోడించి యోగను మరింత మందికి చేరువ చేయాలన్న ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్ష అభినందనీయం. యోగ తత్వం మానవత్వం అనే సద్భావన ప్రతి ఒక్కరిలో కలుగ చేయడం.జూన్ 21.న న్యూయార్క్ లోని ఐ'రా'స సమితి ప్రధాన కార్యాలయం నుండి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గారు అంతర్జాతీయ యోగ వేడుకలకు నాయకత్వం వహిస్తారు.

మధ్య ప్రదేశ్ లోని జబల్ పూర్ నుండి మన దేశంలో



అంతర్జాతీయ యోగ వేడుకలు భారత ఉప రాష్ట్రపతి జగదీష్ దన్కర్ అధ్యక్షత వహిస్తారు. కనీసం 25 కోట్ల మంది హాజరు అవుతారని అంచనా.

ఈరోజు జరిగే వేడుకల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా యోగ ప్రాచుర్యం పెరుగుతోంది. చాలా దేశాల్లో యోగ అభ్యసించే వారి సంఖ్య క్రమ క్రమంగా పెరగడం గమనార్హం. వివిధ వ్యాయామాల ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం పొందవచ్చు .యోగలో ఒక భాగమైన హఠయోగ నేర్చుకుంటే వందల యేళ్లు బతుకవచ్చును అని వైద్య 'ఆరోగ్య అధ్యయనాలు తెలుపుతున్నాయి. పహారిబాబా నుండి స్వామి వివేకానంద వరకు హఠయోగ నేర్చుకునేందుకు తీవ్రంగా కృషి చేశారు.

2026 వ సంవత్సరం థీమ్ ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అనే థీమ్ తో ఈసారి దేశంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహిస్తున్నారు.

వృద్ధాప్యంలో కీళ్లు నొప్పులు తగ్గించి శరీర సమతుల్యత

**ఫ్లెక్సీ బిలిటీ మేరుగుపరచడం**

వయసుతోపాటు వచ్చే ఒత్తిడి ఆందోళన దూరం చేసి మానసిక ఉల్లాసాన్ని పెంచడం. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల తీవ్రత తగ్గించి రోగనిరోధక శక్తిని పెంచడం .వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ హెల్త్ ఏజింగ్ (2021బి 2030)లక్ష్యాలకు

**మద్దతుగా నిలవడం.**

ఈ ఏడాది యోగ జాతీయ వేడుకలు పశ్చిమబెంగాల్ లోని కలకత్తా రెడ్ రోడ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరుగుతున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యంలో సుమారు 200 కంటే ఎక్కువ దేశాల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

కరోనా నియంత్రణ యోగ కరోనా కాలంలో యోగ సాధన అవసరం ప్రాదాన్యతనత పెరిగింది శ్వాస కోశ ఇబ్బందులను అధిగమించడానికి యోగ ఉత్తమ సాధనం కరోనా వైరస్ బారిన పడిన వారిలో తలెత్తే ప్రధాన అనారోగ్య సమస్య శ్వాస కోశ ఇబ్బందులు యోగ ద్వారా అధిగమించ వచ్చును.ఊపిరి తీసుకోవడంలో తలెత్తే ఇబ్బందులను యోగా చిట్కాలద్వారా అధిగమించ వచ్చు.ప్రాణాయామం మానసిక దృఢత్వం ప్రాణాయామం ద్వారా మానసిక దృఢత్వాన్ని సాధించ వచ్చును.భారతీయ మూలాల్లో ప్రాణాయామ వ్యవస్థ వుంది దశాబ్దాల కిందటే ప్రాణాయామాన్ని ఆచరించిన చారిత్రిక ఆధారాలు ఉన్నాయి

మనో బలానికి యోగ మానవునికి అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సడలని మానసిక దృఢత్వాన్నియోగ అందిస్తుంది .స్వామి వివేకానంద సైతంఈవిషయాన్ని వెల్లడించారు. కరోనా వైరస్ వల్ల ఏర్పడిన సంక్షోభ సంక్లిష్ట పరిస్థితుల్లో కూడా భారత్ ధైర్యంగ నిలబడటం గమనార్హం.

యోగ ను పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి ప్రభుత్వం నూతన విద్య విధానంలో కేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాల' కళాశాల స్థాయిలో యోగ ప్రాణాయామం పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి .యోగ పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు రివార్డులు ఇచ్చి సత్కరించాలి.

స్వీయ పరిశీలన సరళ జీవనం వనరుల పరిమితమై వినియోగం ప్రకృతితో మమేకమై జీవించడం ఇవే యోగ మూల స్తంభాల అన్న ఆలోచనలు సమాజంలో కలిగించాలి .

**యోగ సమగ్రవ్యక్తిత్వ వికాసం**

యోగా కేవలం శారీరక వ్యాయామం కాదని అది సమగ్ర వ్యక్తిత్వ పరివర్తనకు మార్గం అనే ప్రచారం జరగాలి. ఆటపాటలు సృజనాత్మకత అలవాట్లు పిల్లలు యౌగలో పాల్గొనే అవకాశం కల్పించాలి . బాల్యంలో యోగాను ప్రోత్సహించడం అంటే తదుపరి జీవితంలో జ్ఞానానికి కావలసిన పునాదులు వేయడమే అన్న అవగాహన పెరగాలి . ప్రస్తుత వినిమయప్రపంచంలో అనవసర వస్తువు వినియోగం పెద్ద సమస్యగా మారింది .యోగ సూత్రాలను పాఠ్యాంశంలో చేర్చి పిల్లలకు వివరించాలి ఎలా ఆచరించాలో ఉదాహరణలతో చర్చించాలి. పర్యావరణహితంగా వ్యవహరించడం ప్రజాజీవనంలో ఆడంబరాలు తగ్గించడం ఉత్తమమనే అభిప్రాయం కలగాలి మానవీయ విలువలను పెంపొందించడంలో యువత ముందుకు రావాలి.రేపుటి పౌరుల ఆనందమయ జీవితానికి యోగను ఒక ఆచరణ మార్గంగా చూపించాల్సిన బాధ్యత అందరిది.

యోగ యువత యోగ సాధన లో యువత సంపూర్ణ భాగస్వాములైతె ఆత్మహత్యలు డ్రగ్స్ మాదక ద్రవ్యాల బారిన పడకుండా మనోనిబ్బర వైఖరి పెరుగుతుంది.యోగలో ప్రజలు భాగస్వాములు అవుతే రాజ్యాంగంలో పేరుకొన్న అందరికీ ఆరోగ్యంఅన్న లక్ష్యం నెరవేరుతుంది.కార్పొరేట్ వైద్య దోపిడి అడ్డుకోవచ్చు వైద్య' ఆరోగ్య రంగములో రాజ్యమేలుతున్న కార్పోరేట్ వైద్య ఆరోగ్య ఆర్థిక దోపిడీని అడ్డుకోవచ్చు.

పిల్లలు పెద్దలు యువకులు మహిళలు అన్ని వయసుల వారు యోగాసనాలు నిత్య జీవితములో ఒక భాగం చేసుకోవాలి.పౌర సమాజం యోగ వల్ల కలిగే విస్తృత ఆరోగ్య మానసిక ఆరోగ్యం ప్రయోజనాల పట్ల అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించాలి . రోగరహిత సమాజ స్థాపన లోయోగ క్రియాశీల పాత్ర పోషించాలి . యోగ ప్రతి వ్యక్తి జీవన శైలి కావాలి. యోగ చేద్దాం ఆరోగ్య భారత్ నిర్మాణానికి పాటుపడుదాం అని ప్రతి పౌరుడు ప్రతిజ్ఞ చెయ్యాలి.

# రన్నింగ్ కాలమ్



కొత్తపార్టీ పెట్టేసింది
కల్వకుంట్ల కవిత
పేరు వాడినంతనే
ఉంటుందా భవిత

తండ్రి దేవుడేగాని
చుట్టూరా దయ్యాలు
పెత్తనం దొరకనందుకే
అన్నాచెల్లెలు కయ్యాలు

-పెనుగొండ బసవేశ్వర్..

## సుడా నిధులు 20 లక్షలతో యుజిడి పనులకు శంకుస్థాపన



**జనసైన్యం సిటి**

53 వ డివిజన్ శర్మనగర్ లో సుడా నిధులు 20 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి,మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కలిసికట్టుగా ముందుకు సాగుతామని అంతర్గత రోడ్లు డ్రైనేజీలకు నిధులు వెచ్చించి ఎక్కడికక్కడ పనులను వేగవంతం చేయడం జరుగుతుందని అన్నారు.ఇంకా చాలా ప్రాంతాలలో చేయాల్సి ఉందని సాధ్యమైనంత వరకు పనులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని చూస్తున్నామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ రాజేంద్ర ప్రసాద్ కార్పొరేటర్ కొంపెల్లి శ్వేతా రమణ్,మహమ్మద్ మేరాజ్, సమియోద్దీన్,హరికృష్ణ,అబ్దుల్ వసీం,అనిల్,రాము,శ్రీనివాస్,కలీమ్ ముల్కల కవిత,అస్థాపురం తిరుమల,జ్యోతిరెడ్డి,కీర్తి కుమార్, బషీర్,ఇమ్రాన్,వర్క్ ఇన్స్పెక్టర్ అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే ఇవ్వాలి



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరంలో నివసిస్తున్న నిరుపేదలందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం రోజున సిపిఐ కరీంనగర్ నగర శాఖ కార్యదర్సు ల సమావేశం పైడిపల్లి రాజు అధ్యక్షతన బద్ద ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో కొన్ని సంవత్సరాల నుండి ఇండ్లు లేక చాలామంది ప్రజలు కిరాయిలలో ఉంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని ఇంటి కిరాయి లు కట్టలేక నానా అవస్థలు పడుతూ ప్రాణాలు తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్న నేటికీ పేదవాడికి ఉండడానికి ఇల్లు లేక, నివసించడానికి జాగలేక దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వడంలో తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. దాదాపు పది సంవత్సరాల కాలంగా చింతకుంటలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారని వాటిని నేటికీ పేద ప్రజలకు పంచకపోవడం చూస్తుంటే పేదల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచుతామని ఇప్పుడు అప్పుడు అంటూ కాలయాపన చేశారు తప్ప పేదలకు పంచలేదని ఆరోపించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలను ఎండగట్టేందుకు, నిర్మాణశీ అయిన డబుల్ బెడ్ రూములు వెంటనే అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని ఈనెల 22 సోమవారం రోజున కలెక్టర్ కార్యాలయం ముందు ఇల్లు లేని నిరుపేదలచే ధర్నా కార్యక్రమం చేస్తున్నామని దీనికి పేద ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పంజాల శ్రీనివాస్ నగర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు న్యాలపట్ల రాజు, కౌన్సిల్ సభ్యులు బీర్ల పద్మ,నలవాల సదానందం శాఖ కార్యదర్సు లు గామినేని సత్యం,బాకం అంజనేయులు, సాయ వేణి రాజమల్లు,కాల్వ శ్రీనివాస్ కాల్వ కొమురయ్య, నునావత్ శ్రీనివాస్,నగునూరి రమేష్,అల్లెపు రాజు, తంగేళ్ల సంపత్, తంగేళ్ల సదయ్య, బోయిని విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఆ బాలుడికి శునకాలే వాహనం



జనసైన్యం సిటి

ఓ చిన్నారి బాలుడు ఏకంగా నాలుగు సునకాలను మంచిగా చేసుకొని ప్రేమ ఆప్యాయలతో వాటిని మంచిగా చేసుకొని ఏకంగా ప్రయాణం కోసం బండిని ఏర్పాటు చేసుకొని వాటిని ఆ బండికి బుర్ర బండి వాలే ఆ బండికి సూనకాలను ఏర్పాటు చేసుకొని ఆ బండి కూర్చొని ప్రయాణిస్తున్న బాలుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో.

## అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు ఫాధర్స్ డే వేడుకలు



**జనసైన్యం సిటి**

స్థానిక కోతిరాంపూర్ లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి, జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన స్వాగత నృత్యం ఎంతో ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థిని విద్యార్థులు యోగాసనాలను ప్రదర్శించి అవి ప్రదర్శించే విధానము మరియు యోగాసనాలు మన జీవితానికి, శరీరానికి ఏ రకంగా ఉపయోగపడతాయో వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యోగా మన దినచర్యలో ఒక భాగం కావాలని యోగా ద్వారా ఎన్నో జటిలమైన ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చని తెలియజేశారు.

అనంతరం ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని వివరించారు.



ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తమ ప్లకార్డ్స్ ద్వారా యోగా యొక్క ఆవశ్యకతను వివరించారు.అనంతరం నిర్వహించిన ఫాధర్స్ డే వేడుకలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు తమ నృత్యాలతో ఈ వేడుకలను హోరెత్తించారు. తండ్రి అన్ని కష్టాలను ఓర్చుకుని తన పిల్లల భవిష్యతును తీర్చిదిద్దుతాడని కొనియాడారు.ఈ కార్యక్రమశీలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సి.హెచ్.పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మరియు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించాలి




**జనసైన్యం సిటి**

ప్రైవేట్,కార్పోరేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడి అరికట్టి,ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేసి,ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని జార్జ్ రెడ్డి పి డి ఎస్ యు ఆధ్వర్యంలో డిఈవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జార్జ్ రెడ్డి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్ మాట్లాడుతూ..

రాష్ట్రంలో నేటి పాఠశాలలు పునః ప్రారంభం నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలలు ప్రారంభమయ్యే వరకు విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు అందించాలని అనేక పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నందున విద్యార్థులు చదువులకు ఆటంకం లేకుండా ప్రణాళికలు రూపొందించాలని, మధ్యాహ్న భోజనం ఇబ్బందులు లేకుండా చూడాలని, కరీంనగర్ జిల్లాలో,నగరంలో ప్రైవేట్ పాఠశాలల వారు నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ ఫీజుల పేరిట వేలాది రూపాయలు వసూలు చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా టెక్నో ,ఈటెక్నో , వరల్డ్,ఒలంపియాడ్, వంటి పేర్లతో ప్రచారం చేస్తున్నరూ , ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకున్నారని, ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకుండా విద్యాశాఖ నిబంధనలు పాటించకుండా పాఠశాలలు నిర్వహణ చేస్తున్నారని, పాఠశాల ఆవరణలోని పుస్తకాలు యూనిఫామ్స్ అమ్ముతు పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చారని, జిల్లాలో అనుమతులేని పాఠశాలలను గుర్తించి వాటి పేర్లు బహిర్గతం చేయాలని ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో జీవో నెంబర్ 1 ,42 91 అమలు చేసే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని, లేక పాఠశాలలు రెసిడెన్షియల్ పేరిట అదనపు ఫీజులు వసూలు చేస్తున్నాయని,జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టే విధంగా చర్యలు తీసుకొని నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై ఉక్కు పాదం మోపాలని తమరికి ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా కౌన్సిల్ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ నవీన్ కృష్ణ అఖిల్ పాల్గొన్నారు.

## ఆత్మనిర్భర్ మహిళా పంచాయత్ పోటీలో సాధించిన కొరటపల్లి గ్రామ సర్పంచ్



**జనసైన్యం సిటి**

ఆత్మనిర్భర్ మహిళా పంచాయత్ పోటీలో దేశవ్యాప్తంగా ప్రథమ స్థానం సాధించిన కొరటపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ గారిని గౌరవ కేంద్ర హోం శాఖ సహాయక మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించి తమ హర్షాతిరేకాన్ని వ్యక్తం చేశారు. ఈ విజయం కొరటపల్లి గ్రామానికి విశిష్ట గుర్తింపును తీసుకువచ్చిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు అన్ని కుల సంఘాల పెద్దలు గ్రామ ప్రజలు యువకులు, భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది దేశంలోనే మా గ్రామానికి ప్రథమ స్థానం ఫస్ట్ ప్రైజ్ మా సర్పంచ్ గారు సాధించినందుకు గ్రామ ప్రజలం గర్వపడతా ఉన్నాం. ఇకముందు ఎన్నో విజయాలు దక్కాలని ఈ సందర్భంగా ప్రజలు కోరుకుంటున్నారు.

## క్రమశిక్షణతో కూడిన జీవనశైలితో లక్ష్య సిద్ధి సుసాధ్యం



**జనసైన్యం సిటి**

సక్రమమైన క్రమశిక్షణతో కూడిన దిన చర్యను అలవాటు చేసుకోవడం వల్ల ఎంచుకున్న రంగంలో తప్పక రాణించవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షకులు, రచయిత, విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు సెయింట్ జార్జ్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్, స్కూలు బ్యాగులు, స్కూల్ యూనిఫామ్స్, డ్రస్సులు లాంటి విద్యకు సంబంధించిన ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...పిల్లలు బాగా చదవాలి నైతిక విలువలతో , క్రమశిక్షణతో కూడిన ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో మంచి పౌరలుగా గుర్తింపు పొందాలని సమయపాలనతో సక్రమంగా కృషి చేసిన విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించడంలో విజయం పొందాతారని అన్నారు. ప్రతి రోజు విధిగా 3 – 4 గంటలు చదవడమ అలవాటు చేసుకోవడం వల్ల జీవితాంతం ఆ సదలవాటు మనల్ని ఉన్నత విద్యావంతులను చేస్తుందని అన్నారు. ఇష్టంతో కష్టపడి చదివి కలెక్టర్, డాక్టర్,ఇంజనీర్, పోలీస్, లాయర్, ఉపాధ్యాయులు, ఔత్సాహిక వ్యాపారవేత్తలు కావాలని సూచించారు. బలమైన కోరికతో ఇష్టంగా కష్టపడి లక్ష్య సాధనకు కృషి చేయాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమములో సెంట్ ఆల్ఫోన్ ప్రిన్సిపాల్ ఫాదర్ సంతోష్, సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ జిసా, సఖి సెంటర్ అడ్మిస్ట్రేషన్ లక్ష్మీ, సిస్టర్ విజయరాణి, సిస్టర్ జాయిస్, సిస్టర్ అరుణ, సంస్థ ప్రతినిధులు, మర్రి మల్లేశం, నరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రూప, రమేష్, స్రవంతి, మౌనిక, సరిత, జమున, విజయ, గంగాలతో పాటు 150 పిల్లలు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫాతిమా నగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 105 మంది బాల బాలికలకు 4 లక్షలకు పైగా విలువైన నోట్ బుక్స్, డ్రెస్, బ్యాగ్స్, పెన్స్,పెన్సిల్, స్కేల్, ఎరైజర్, చాక్ మార్స్ లాంటి విద్యా సంబంధ వస్తువులను ముఖ్య అతిథి డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డితో పాటు ఇతర అతిథులు ప్రదానం చేయడం జరిగింది.

## భగవతి , ఆర్విన్ ట్రీ పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఫాదర్స్ డే వేడుకలు



**జనసైన్యం సిటి**

భగవతి మరియు ఆర్విన్ ట్రీ పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వ్యాయామ శిక్షకులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగాసనాలు, సూర్య నమస్కారాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ బి. రమణారావు మరియు డైరెక్టర్ బి. విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులు, తల్లిదండ్రులను అభినందించారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, తల్లిదండ్రుల భాగస్వామ్యం విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి. రమణారావు మాట్లాడుతూ యోగా వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. వ్యాయామ మరియు యోగా శిక్షకుల ఆధ్వర్యంలో పలు యోగాసనాలు, ప్రాణాయామ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అదే సందర్భంగా ఫాదర్స్ డే వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. ప్రీకిడ్స్ విద్యార్థుల తండ్రులను ప్రత్యేకంగా ఆహ్వానించి, వారి పిల్లలతో కలిసి సన్మానించారు. తండ్రి–పిల్లల అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ప్రత్యేక ఫోటో సెషన్ నిర్వహించి, మధుర జ్ఞాపకాలను అందించారు. ఈ కార్యక్రమం తల్లిదండ్రులు, విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు, ప్రధానోపాధ్యాయులు, సహ ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.







## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు




**జనసైన్యం సిటి**

స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఫాదర్స్ డే మరియు అంతర్జాతీయ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ హన్మంత రావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేడుకలలో భాగంగా తండ్రుల కోసం ప్రత్యేకంగా పలు వినోదాత్మక ఆటలు, సరదా పోటీలు మరియు కుటుంబ బంధాలను బలోపేతం చేసే కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరై తండ్రులు ఉత్సాహంగా పాల్గొని, తమ పిల్లలతో కలిసి ఆనంద క్షణాలను గడిపారు. పాఠశాల ప్రాంగణం మొత్తం నవ్వులు, సందడి, హర్షధ్వానాలతో కళకళలాడింది. విద్యార్థుల తండ్రులు క్రీడలలో పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన తండ్రులకు పాఠశాల డైరెక్టర్ హన్మంత రావు బహుమతులు అందజేశారు.



ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా॥ ఇ. ప్రసాద రావు గారు మాట్లాడుతూ తండ్రి కుటుంబానికి బలమైన ఆధారం అని, పిల్లల ఎదుగుదలలో ఆయన పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. అలాగే సంగీతం వ్యక్తిత్వ వికాసానికి, మానసిక ప్రశాంతతకు ఎంతో దోహదపడుతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత మరియు సంగీత ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ స్క్రిప్ట్ రీడరే

## ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



**జనసైన్యం సిటి**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణలో ఇటీవల పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు, తెలంగాణ విభజనకు తాను వ్యతిరేకం కాదని కానీ తెలంగాణ విభజన తీరుకు తాను వ్యతిరేకమని మాట్లాడడాన్ని తప్పుపడుతూ, ఆయన ఏపీకి డిప్యూటీ సీఎం అయిన ఇంకా ఆయన స్క్రిప్ట్ రీడర్ గానే ఉన్నారని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. శనివారం ఆయన ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర,భాషా సంయుక్త రాష్ట్రాల గురించి ఎక్కడ కూడా అధ్యాయం చేసినట్లు లేదన్నారు. అయినా కూడా మీరు ఆంధ్రప్రదేశ్ లో సీనియర్ నాయకులైన వెంకయ్య నాయుడు, చంద్రబాబు నాయుడు, కెవిపి రామచంద్ర రావు లు ఈ ప్రశ్న వేస్తే, లెక వారితో మీరు తెలంగాణ విభజన జరిగిన తీరు సరిగా లేదని మాటను వారితో కనుక అనిపిస్తే మేము అనగా కొరివి వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ప్రొఫెసర్ వెంకటనారాయణ లము 100 పేజీల బుక్ లెట్ ను మీకు ఆంధ్ర ప్రజలకు నాయకులకు, తెలంగాణ ప్రజలకు నాయకులకు అందిస్తామన్నారు. కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పరిశుభ్రంగా ఉండాలని పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం కంటే ముందే క్లీనింగ్ లో పాల్గొని శుభ్రం చేయించడం, చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాదులో ఎన్ని క్లబ్బులు,ఎన్ని పబ్బులు ఉన్నాయి వాటి కార్యకలాపాలు ఏమిటి..? వాడికి పర్మిషన్లు ఉన్నాయా! చిన్న చిన్న వయసులో ( 20, 25 ఏళ్ల) యువతి యువకులకు ఎలా పర్మిషన్లు ఇస్తున్నారు. కనీసం 30 సంవత్సరాలు దాటితేనే వాటిలోకి అనుమతి ఇచ్చేలా కేంద్ర హోం సహాయశాఖ మంత్రిగా బండి సంజయ్ కుమార్ తగిన రూల్స్ తీసుకోవాలని కోరారు. ఇల్లీగల్గా నడుస్తున్న క్లబ్బులను, పబ్బులను మూసి వేయించాలని కోరారు. హైదరాబాద్ డిసిపి పరిశీలిస్తే క్లబ్బులు పబ్బుల్లో అక్రమ కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ క్లబ్బుల, పబ్బుల వలన వేలాదిమంది యువతీ, యువకుల జీవితాలు నాశనం అయితున్నాయని ఆ విషయం స్వయంగా మీకు తెలుసా అని అన్నారు. కనుక వాటిని మార్చే విధంగా మీరు ప్రయత్నం చేయాలని అందుకు తమ వంతుగా సహకారం అందిస్తామని తెలిపారు. ఇప్పుడు దేశంలో జరుగుతున్న రాజకీయ వ్యవస్థలో ఒక పార్టీలో ఎంపీగా ఎమ్మెల్యేగా గెలిచిన వారు ఇంకో పార్టీలో పదుల సంఖ్యలో పార్టీ ఫిరాయింపులు చేయడం అంతా కూడా ప్రజలకు నచ్చడం లేదన్నారు. నీట్ పరీక్ష పత్రాలు, సీబీఎస్ సి , కామన్ యూనివర్సిటీ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ లో అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. అయితే గత యూపీఏ ప్రభుత్వంలో ఇవి బాగాలేవు అని ప్రజలు అనుకొని, ఎన్డీఏ కూటమి హయాంలో బాగా జరుగుతాయని భావించినప్పటికీ అవి జరగడం లేదన్నారు ఇవి కూడా ప్రజలకు నచ్చడం లేదన్నారు. దేశంలో విద్యార్థులు అడుగుతున్న డిమాండ్లను నెరవేర్చాలని భావిస్తూ, అలాగే కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రధాన్ రాజీనామా చేస్తే బాగుంటుందని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. దీనిమీద తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. విద్యార్థుల ఉద్యమాన్ని అణచివేస్తే అది ఆగదని మరింత భారతదేశంలో ఎక్కువవుతుంది అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు..

# రహదారుల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి



**జనసైన్యం సిటి**

గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం బెజ్జంకి మండలం దేవక్కపల్లి, పోతారం, పెరుకబండ గ్రామాల్లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మెరుగైన రహదారులు ఎంతో అవసరమన్నారు. ప్రజలకు రాకపోకల సౌకర్యం కల్పించడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ముఖ్యంగా గ్రామాల మధ్య కనెక్టివిటీ పెంచడంతో అభివృద్ధికి బాట వేయడమేనని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో దేవక్కపల్లి గ్రామ సర్పంచ్ నేరెళ్ల వెంకటలక్ష్మి-రాజయ్య,పోతారం గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి,పెరుకుబండ సర్పంచ్ కర్రావుల స్వప్న, ఆయా గ్రామాల పార్టీ ధ్యక్షులు గ్రామశాఖ అధ్యక్షులు పంజాల అజయ్, కె.బాబు,కె.తిరుపతి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డితోపాటు పలువురు సర్పంచులు, పార్టీ గ్రామాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పరామర్శలుబెజ్జంకి మండలం పాపన్నపల్లి, బెజ్జంకి ఎక్స్ రోడ్డు, గాగిల్లాపూర్ గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతులకు నివాళులర్పించడమే కాకుండా వారి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు.



# ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై ఉక్కుపాదం మోపాలి



**జనసైన్యం సిటి**

హుజూరాబాద్ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు విద్యా సంస్థలుగా కాకుండా వ్యాపార సంస్థలుగా మారి తల్లిదండ్రులపై అనవసర ఆర్థిక భారం మోపుతున్నాయని బీసీ ఆజాదీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ అన్నారు . విద్యను హక్కుగా అందించాల్సిన పాఠశాలలు విద్యార్థులు మరియు తల్లిదండ్రుల బలహీనతలను ఆసరాగా చేసుకుని అధిక లాభాల కోసం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.

ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు, షూస్, బెల్టులు, టైలు మరియు ఇతర విద్యా సామగ్రిని పాఠశాలల ద్వారానే కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నాయని తెలిపారు. కొన్ని పాఠశాలలు మార్కెట్‌లో రూ.2,000 నుండి రూ.3,000 వరకు లభించే వస్తువులను రూ.5,000 నుండి రూ.10,000 వరకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నాయని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇప్పటికే పెరిగిన విద్యా ఫీజులు, రవాణా ఛార్జీలు, హాస్టల్ ఖర్చులు, ఇతర జీవన వ్యయాలతో ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రైవేట్ పాఠశాలల ఈ విధానాలు వారిని మరింత ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు మౌనంగా భరిస్తున్న పరిస్థితిని కొందరు యాజమాన్యాలు దుర్వినియోగం చేస్తున్నాయని విమర్శించారు. విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం పాఠశాలలు పుస్తకాలు, యూనిఫారాలు విక్రయించడం లేదా నిర్దిష్ట దుకాణాల నుండి కొనుగోలు చేయాలని బలవంతం చేయడం సరికాదని గుర్తు చేశారు. అయినప్పటికీ అనేక పాఠశాలలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. కొంతమంది తల్లిదండ్రులు బయట కొనుగోలు చేసిన యూనిఫారాలు లేదా పుస్తకాలను అంగీకరించకపోవడం కూడా జరుగుతోందని తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఈ వ్యవహారాలపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించాలని, మండలశీలో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫారాలు విక్రయిస్తున్న యాజమాన్యాలపై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే గుర్తింపు రద్దు చేసే వరకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై హుజూరాబాద్ మండల విద్యాధికారి విడాపు శ్రీనివాస్ (M E O) గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుని తనిఖీలు నిర్వహించాలని కోరడం జరిగింది .విద్య అనేది వ్యాపారం కాదని, సమాజ నిర్మాణానికి పునాది అని పేర్కొన్న పంజాల రేవంత్, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ లాభాపేక్షతో వ్యవహరించే సంస్థలను ప్రభుత్వం ఉపేక్షించకూడదన్నారు. తల్లిదండ్రుల హక్కులను పరిరక్షించడం, విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడం, విద్యను అందరికీ అందుబాటులో ఉంచడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అక్రమ వసూళ్లు, బలవంతపు కొనుగోళ్లు, విద్యాశాఖ నిబంధనల ఉల్లంఘనలపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ ఆజాదీ ఫెడరేషన్ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి, రఘువర్ధన్, శ్రీ కృష్ణ, రమేష్,అక్షయ్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లూ బెల్స్ హైస్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**జనసైన్యం సిటి**




బ్లూ బెల్స్ హైస్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ మరియు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం.

కరీంనగర్‌లోని హనుమాన్‌నగర్ ప్రాంతంలో ఉన్న బ్లూ బెల్స్ హైస్కూల్లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరియు రోడ్డు భద్రత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి +ఫ్లుఅంఫ్లుఎ రాయిఫ్లు కూా ఖత్ఆ ఎశీతీతీవజుఅశీఅ, తీశ్రుస ఝటవ్ఎ ఎఅతీవషిశీతీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలను పాటించడం, హెల్మెట్ ధరించడం, జీబ్రా క్రాసింగ్‌ను ఉపయోగించడం, వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వినియోగాన్ని నివారించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు మరియు యోగా ప్రాముఖ్యతను తెలియజేశారు. ఉపాధ్యాయులు వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ మరియు చైర్మన్ లిజంగా సునీత మనోహర్ రెడ్డిలి మాట్లాడుతూ, యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణను అభివృద్ధి చేస్తుందని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా మన భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగా మరియు రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించుకున్నారు.






# డ్రగ్స్ వ్యసనం పద్మవ్యూహం లాంటిది.




**జనసైన్యం సిటి**

మన దేశాన్ని కొన్ని శత్రు దేశాలు బౌతికంగా ప్రత్యక్షంగా ఎదుర్కొన లేక పరోక్షంగా దేశంలో ఉన్న మానవ వనరులను ముఖ్యంగా ప్రపంచంలో నే అత్యధిక యువత యొక్క భారత భవిష్యత్తును విధ్వంసం చేయాలని కుట్ర చేస్తున్నారని అందులో భాగంగానే మత్తు పదార్థాలకు విద్యార్థులను యువకులను ముఖ్యంగా బానిస అయ్యేలా చేస్తున్నారని ఇది రానున్న రోజుల్లో చాలా ప్రమాధకరంగా మారే అవకాశం ఉందని ప్రముఖ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, ఐ ఆర్ సి ఏ ప్రకృతి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగేశ్వర్ గాలిపల్లి అన్నారు.. ఈరోజు స్థానిక కోతి రాంపూర్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక మిషన్ పరివర్తన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు.. మత్తు వ్యసనం 100% పద్మావ్యూహం లాంటిదని, ఒకసారి వెళ్లడమే కానీ, బయటికి రావడం క్లిష్టమని తెలిపారు.. డ్రగ్స్ మహమ్మారి పట్ల తెలంగాణ ప్రభుత్వం కూడా కఠినంగా వ్యవహారిస్తుందని విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కేశవ రెడ్డి తెలిపారు.. నషా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కుతాడి తిరుపతి విద్యార్థుల చే డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు,ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ సంపత్, ఏ పి ఏ ఇండియా సైకాలజిస్ట్ జిల్లా కార్యదర్శి బొల్లంపల్లి సత్యప్రకాష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డు కాలనీలో ఉచిత వైద్య శిబిరం




నగరంలోని 7వ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్ గారి ఆధ్వర్యంలో అపోలో రీచ్ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం వద్దకు చేశారు ఈ కార్యకరమానికి డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచితంగా బీపీ, షుగర్, థైరాయిడ్, కంటి పరీక్షలతో పాటు గుండెకు సంబంధించి ఉచితంగా జుజ+ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్ అపోలో ఆస్పత్రి నుండి వచ్చిన డాక్టర్ల బృందాన్ని సన్మానించి ప్రతీ 6 నెలలకోసారి మా డివిజన్ లో ఇలాంటి క్యాంప్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చందా సుధాకర్, కార్యదర్శి పాల్తేపు సుధాకర్, సభ్యులు గణపతి రెడ్డి, నలువాల రాజేందర్, రవీందర్ రాజు, లక్ష్మీనారాయణ, సుదర్శన్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# యువత ప్రేమల పేరుతో మోసపోవద్దు




మానవ సంబంధాలు, వ్యక్తికి వ్యక్తికి మధ్య ప్రేమ పటిష్టంగా ఉన్నప్పుడే సమాజం కూడా మానవీయ కోణంలోనే నిర్మాణమవుతుందని కాకపోతే నేడు యువత వయసు రీత్యా వచ్చే వ్యామోహమే ప్రేమ అనుకొని మోసపోతున్నారని, ప్రేమకు,వ్యామోహానికి మధ్య వ్యత్యాసాన్ని గుర్తెరిగి నడుచుకోవాలనితెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ సంచాలకులు, ఐ.ఎ.ఎస్ అధికారి జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పేర్కొన్నారు.శనివారం స్థానిక ఫిలిం భవన్ లో సమతా సాహితి ఆధ్వర్యంలో సాహితీవేత్త డా. గంగ్ర లక్ష్మణరావు తన తండ్రి పేరిట ఇచ్చే కీ.శే. గంగ్ర హనుమంతరావు స్మారక సాహితీ పురస్కారాన్ని ప్రేమలు నవల రచించిన తటవర్తి నాగేశ్వరికి ప్రధానం చేసి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఆధునిక సాంకేతిక యుగంలో మానవుల మధ్య ఆత్మీయతలు, అనుబంధాలు దెబ్బతింటున్నాయని ఈ తరుణంలో మానవ సంబంధాల నిర్మాణం జరగడానికి సాహిత్యం ఉపకరిస్తుందని, ఆ దిశగా తటవర్తి నాగేశ్వరి ప్రేమలు నవల రూపంలో సమాజానికి అద్భుతమైన సందేశాన్ని అందించారని ఆయన ప్రశంసించారు.సమాజంలో ప్రేమకు, మోహానికి మధ్య ఉన్న వైరుధ్యాన్ని రచయిత్రి నిజ జీవిత సంఘటనలతో ప్రతీకాత్మకంగా చిత్రీకరించారని, సమాజానికి నిజమైన ప్రేమ ఆవశ్యకత ఎందుకు అవసరమో ఈ నవల ద్వారా వివరించారన్నారు. సమాజాన్ని ప్రేమమయం చేసి,అసలైన ప్రేమ అంటే ఏమిటో తెలిపే ఇలాంటి సాహిత్యం మరింత రావాలని ఆయన ఆశించారు. ప్రముఖ పండితులు డా" గంగ్ర లక్ష్మణరావు వారి తండ్రి పేరు మీదుగా సాహిత్య పురస్కారాన్ని అందిస్తూ మా అందరికి ఆదర్శంగా నిలిచారని,ఇప్పటికీ వారి బాపును గుర్తుచేసుకోవడం రేపటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి ఆచార్య కరిమిండ్ల లావణ్య, గౌరవ అతిథి ఆడెపు లక్ష్మీపతి, ఆచార్య కొత్తిరెడ్డి మల్లారెడ్డి, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు గాజుల రవీందర్, సాహితీ గౌతమి ప్రధాన కార్యదర్శి కొత్త అనిల్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమానికి తత్వాది ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించగా స్తంభంకాడి గంగాధర్ సంస్థ నివేదికను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విలాసాగరం రవీందర్, గంగ్ర సతీశ్ చందర్ రావు,గంగుల శ్రీకర్, మాదాడి నారాయణ రెడ్డి, మచ్చ హరిదాసు, నామిని సుజనాదేవి,రియా, గజేందర్ రెడ్డి,ఎర్రోజు వెంకటేశ్వర్లు, బివిఎన్ స్వామి,అన్నవరం దేవేందర్,నంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దాం




**జనసైన్యం సిటి**

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నార్కోటిక్ కోఆర్డినేషన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నియంత్రణ సమాజంలోని ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని పేర్కొన్నారు. యువతను మత్తు బారిన పడకుండా కాపాడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రగ్స్ రహిత జిల్లాగా కరీంనగర్‌ను తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా యువతను సరైన మార్గంలో నడిపించవచ్చని పేర్కొన్న ఆమె, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని సూచించారు.

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, ఈ నెల 26న నిర్వహించే అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యాసంస్థల్లో విద్యార్థులకు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలకు, గ్రామ సభల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నామని, అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ నెల 22 నుంచి విద్యార్థులతో పోస్టర్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం, విద్యాసంస్థలను సందర్శించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 26న ర్యాలీలు, గ్రామ సభలు, డ్రగ్ కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు వివరించారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో పాన్ షాపులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డీసీపీఓ) పర్వీన్ మాట్లాడుతూ, "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17 నుంచి చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. అనంతరం "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో ఆర్డీవోలు షర్మిల, జల కుమారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు నార్కోటిక్స్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్ పోలీస్, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు ప్రజలు ఈ అవగాహన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొని, "మాదకద్రవ్యాలకు నో చెప్పండి - ఆరోగ్యకరమైన జీవితాన్ని ఎంచుకోండి" అనే సందేశాన్ని వ్యాప్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి ఒక్కరు https://nmba.dosje.gov.in/volunteer/registration ద్వారా "నషా ముక్త్ మిత్ర" (Nasha Mukth Mitr) గా నమోదు చేసుకోవాలని, https://nmba.dosje.gov.in/content/take-a-pledge ద్వారా ఆన్‌లైన్ ప్రతిజ్ఞ చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలను సమన్వయపూర్వకంగా విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించారు.

# రాబోయే రోజుల్లో కరీంనగర్ రూపురేఖలు మారుస్తా




కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కామెంట్స్

మేయర్, డిప్యూటీ మేయర్ తో కలిసి కరీంనగర్ సీసీ రోడ్డు, డ్రెయిన్ పైప్ లైన్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి

కేంద్రం నుండి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు భారీ ఎత్తున నిధులు వస్తున్నందున రాబోయే రోజుల్లో కరీంనగర్ రూపురేఖలే మారడం ఖాయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అభివృద్ధిలో కరీంనగర్ ను రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లోని జ్యోతినగర్ లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ రూ.67 లక్షల సాధారణ నిధులతో నిర్మించిన డ్రెయిన్ పైప్ లైన్, సీసీ రోడ్డును కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావుతోపాటు పలువురు కార్పొరేటర్లు, బీజేపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. "కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని బీజేపీకి అప్పగించిన నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేయాలని కసితో పనిచేస్తున్నా. అందులో భాగంగా కేంద్ర పెద్దలను ఒప్పించి యూసీఎఫ్ జాబితాలో కరీంనగర్ ను చేర్పించాను. ఫలితంగా కేంద్రం నుండి రూ.840 కోట్లు నిధులు తీసుకొచ్చిన. యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ రూపురేఖలే మార్చబోతున్నాం. డంపింగ్ యార్డు కోసం కూడా రూ.80 కోట్లు విడుదలయ్యాయి. నిధుల్లేక గతంలో కరీంనగర్ కార్పొరేటర్లు పడ్డ కష్టాలు నాకు తెలుసు. ఈసారి పుష్కలంగా నిధులొస్తున్నాయి...గల్లా ఎగరేసి అభివృద్ధి పనులు చేసుకోవచ్చు. గతంలోనూ రూ.900 కోట్ల స్మార్ట్ సిటీ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేసినం. అమ్రుత్ 1, 2 ద్వారా రూ.277 కోట్లు ఖర్చు చేసినం. శివారు ప్రాంతాలను కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం. కరీంనగర్ సిటీలో పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తా. అంతిమంగా రాష్ట్రంలోనే కరేంనగర్ కార్పొరేషన్ ను మోడల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతా."అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ఏడేళ్లలో రూ.22 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. "శాతవాహన కాలేజీకి 12బి హోదా తీసుకొచ్చిన. లా కాలేజీ మంజూరు చేయించిన. ఎస్సారార్ కాలేజీకి అటానమస్ హోదా తెచ్చిన. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి నిధులు తెచ్చిన. జమ్మికుంట స్టేడియం నిర్మాణం కోసం నిధులు తెచ్చిన. సీఎస్సార్ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్స్ అందించిన. ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు అందించిన. త్వరలోనే మళ్లీ టెన్త్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందిస్తా."అని పేర్కొన్నారు.